# వర్ణవివక్ష - దళితులు

శిరివెళ్ళ ప్రసాద్ ...✍

**19**వ శతాబ్దంలోని 50వ, 60వ, 70వ దశకాలలో దక్షిణాది దేశాలు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వాన్ని పొందాయి. ఐక్యరాజ్యసమితి వలసపాలనలోని దేశాలకు స్వాతంత్ర్య ప్రకటనపై డిక్లరేషన్ (1960) అన్నిరకాలైన జాతి వివక్షల నిర్మూలనపై (1963) ప్రకటనలు చేసింది. దక్షిణాఫ్రికాలో జాతివివక్ష వ్యవస్థాగతంగా మారి ఆచరించబడడంతో దానిని అన్ని దేశాలు ఏకగ్రీవంగా ఖండించాయి. జాతివివక్షపై పోరాటంలో ఇదే మైలురాయి. ఇది గుర్తుంచుకోవాల్సిన ఒక ముందుడుగు. ఈ నేపథ్యంలోనే 1965లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ (జి.ఎ) అన్ని రకాలైన జాతివివక్షల నిర్మూలనపై అంతర్జాతీయ ఒప్పందాన్ని (ఐసిఇఆర్‌డి) ఆమోదించింది.

ఐ.సి.ఇ.ఆర్.డి ప్రకారం దేశాలకు గల బాధ్యతల అమలును పర్యవేక్షించేందుకు ఒక స్వతంత్ర సంస్థ అవసరాన్ని గుర్తించడం జరిగింది. ఈ లక్ష్యాల సాధన కోసమే సి.ఇ.ఆర్.డిని స్థాపించడం జరిగింది. నైతికంగా అత్యున్నత స్థానంలో నిష్పాక్షికతకు మారుపేరుగా నిలిచిన 18 మంది నిపుణులు సిఇఆర్‌డిలో సభ్యులుగా ఉంటారు.

వివిధ రూపాల్లో కొనసాగే వర్ణవివక్షా నిర్మూలనకి సంబంధించి 1968లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో భారతదేశం సభ్యురాలిగా పాల్గొన్నది. అప్పటి నుండి సదస్సు యొక్క 9వ అధికరణం అవసరాలకి అనుగుణంగా 1996 వరకు భారతదేశం నిర్ణీతకాలపు నివేదికల్ని సమర్పించింది. (మార్చి 2001 నాటికి భారతదేశ జనాభా 102 కోట్ల 85 లక్షలు, 53 కోట్ల 21 లక్షలు పురుషులు, 49 కోట్ల 64 లక్షలు మహిళలు) వీరిలో 16 కోట్ల 72 లక్షల మంది దళితులు అనగా అంటరాని కులాలు ఉన్నారు. వీరితో పాటు ముస్లిం జనాభాలో, క్రైస్తవ జనాభాలో కూడా దళితులు ఉన్నారు. (సుమారుగా 4 కోట్ల 20 లక్షల మంది ముస్లిం దళితులు, 1 కోటి 60 లక్షల మంది క్రైస్తవ దళితులు ఉన్నారు) భారతదేశంలో అంటరానివారిగా వీరిని గుర్తించినా వీరు వేరే మతాల్లో ఉన్న కారణంగా వీరికి రాజ్యాంగ రక్షణలు అందుబాటులోకి రాలేదు.

కులవ్యవస్థ అనేది హిందూ సామాజిక వ్యవస్థ. కులవ్యవస్థలో అసమానత్వం, నిచ్చెనమెట్ల హెచ్చు తగ్గులు పాదుకొని ఉంటాయి. వీరు చెప్పే మానవత్వానికి, ఐక్యతకి ఇది భిన్నంగా ఉంటుంది. ఈ నిచ్చెనమెట్ల వ్యవస్థలోని చాతుర్వర్ణ వ్యవస్థలో కులాలన్నీ అగ్రభాగాన ఉంటాయి. దళితులు ఈ చాతుర్వర్ణ వ్యవస్థ నుండి దూరంగా నిలివేయబడిన వారిగా అంటరానివారిగా చూడబడుతున్నారు.

అన్నిరకాల వర్ణ వివక్షా నిర్మూలనకి (సిఇఆర్‌డి) సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం భారత ప్రభుత్వపు 15 నుండి 19వ నిర్ణీత కాలనివేదికలపై 23-02-07, 26-02-07లలో ఈ సమావేశాల్లో అనేకమంది యన్.జీ.వోలు నివేదికలు సమర్పించారు. దళిత మానవహక్కుల పర్యవేక్షణలో భారత ప్రభుత్వ బాధల అమలుకు ఇవి సహకరించేవిధంగా ఉన్నాయి. వర్ణ వివక్షా నిర్మూలన సంఘం (సిఇఆర్‌డి) ఎదుట భారత ప్రభుత్వ వాంగ్మూలము. ఫిబ్రవరి 23 శుక్రవారం భారత ప్రభుత్వ సోలిసిటర్ జనరల్ అయిన హెచ్.ఐ. మిస్టర్ గులామ్ ఇ. వహంతి భారత ప్రభుత్వపు ప్రతినిధి సంఘానికి నాయకునిగా కుల వివక్షకి వ్యతిరేకంగా పనిచేయడానికి, భారత ప్రభుత్వం పూర్తిగా బద్ధురాలిగా ఉందని ప్రకటించాడు. ఈ సమావేశంలో భాగంగా కులవివక్షకి సంబంధించిన సమాచారాన్ని తెలియజేసేందుకు ఒప్పుకోలేదు.

ఇదే విధమైన ఉద్దేశ్యంతో 2001లో జరిగిన డర్బన్ సదస్సులో కూడా భారత ప్రభుత్వం కులం, జాతి వివక్షలో భాగం కాదని, కులవివక్ష భారతదేశపు ఆంతరంగిక సమస్యమాత్రమేనని తెలియపర్చింది. ఆ సదస్సుపై సభ్యసమాజంలో జరిగిన చర్చ మీ అందరికీ విధితమే. ఇదేవిధమైన అభిప్రాయాన్ని ఈ కమిటీ సమావేశంలో భారత ప్రభుత్వం మరలా వెలిబుచ్చడం దానిపై కమిటీ సభ్యులు సుదీర్ఘమైన చర్చలు జరిపి కులవివక్ష జాతి వివక్షల కమిటీ ఆర్టికల్ 1 పరిధిలోనే వస్తుందని భారత ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఇది వివిధ స్థాయిల్లో సాగిన దళిత మానవహక్కులు ఉద్యమాల విజయంగా భావించవచ్చు.

భారత ప్రభుత్వపు నివేదిక సమర్పణని ఆసరాగా తీసుకొని యన్.సి.డి.హెచ్.ఆర్. సాక్షి మానవహక్కుల నిఘా మరి ఇతర కొన్ని సంఘాలతో కలిసి ప్రత్యామ్నాయ నివేదికని తయారుచేసి కమిటీ సభ్యులకు అందజేసి ఐక్యరాజ్యసమితి సమావేశంలో పరిశీలకులుగా పాల్గొనడం జరిగింది. ప్రభుత్వ నివేదికపై కమిటీ సభ్యులు తీవ్రమైన అసంతృప్తిని వెలిబుచ్చారు. ఏ రకమైన వివక్ష అయినా ఈ కమిటీ పరిధిలోకి వస్తుందని దీన్ని అవకాశంగా తీసుకొని భారత ప్రభుత్వం కుల వివక్ష నిర్మూలనకి బాధ్యత తీసుకోవాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. భారత ప్రభుత్వ నివేదిక, మేము సమర్పించిన ప్రత్యామ్నాయ నివేదిక మరియు సమావేశ సారాంశాన్ని కమిటీ చేసిన సిఫార్సులను మీ అందరి దృష్టికి తీసుకురావాలనేదే మా ఈ చిరు ప్రయత్నం. ●

# అన్నిరకాల వర్ణ వివక్షా నిర్మూలనపై ఐక్యరాజ్యసమితి కమిటీకి భారత ప్రభుత్వం సమర్పించిన నివేదిక

## U.N. Committee Elimination of Racial Discrimination

*19వ శతాబ్దంలోని 50వ, 60వ, 70వ దశకాలలో దక్షిణాది దేశాలు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వాన్ని పొందాయి. ఐక్యరాజ్యసమితి వలసపాలనలోని దేశాలకు స్వాతంత్ర్య ప్రకటనపై డిక్లరేషన్ (1960) అన్నిరకాలైన జాతి వివక్షల నిర్మూలనపై (1963) ప్రకటనలు చేసింది. దక్షిణాఫ్రికాలో జాతివివక్ష వ్యవస్థాగతంగా మారి ఆచరించబడడంతో దానిని అన్ని దేశాలు ఏకగ్రీవంగా ఖండించాయి. జాతివివక్షపై పోరాటంలో ఇదో మైలురాయి. ఇది గుర్తుంచుకోవాల్సిన ఒక ముందడుగు. ఈ నేపథ్యంలోనే 1965లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ (జి.ఎ) అన్ని రకాలైన జాతివివక్షల నిర్మూలనపై అంతర్జాతీయ ఒప్పందాన్ని (ఐసిఇఆర్‌డి) ఆమోదించింది.*

*నిర్దిష్టంగా జాతి వివక్షకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం కోసం పాటుపడుతున్న ఏకైక అంతర్జాతీయ న్యాయబద్ధ సాధనంగా ఐసిఇఆర్‌డిని పరిగణిస్తున్నారు. ఒప్పందంలోని నిబంధనల అమలును పర్యవేక్షించాల్సిన బాధ్యతతో 18మంది స్వతంత్ర నిపుణులతో కూడిన నిపుణుల సంఘాన్ని దీని కింద ఏర్పాటుచేశారు. వ్యక్తులవే కాకుండా సామూహిక హక్కులను పరిరక్షించడం కూడా ఐసిఇఆర్‌డి ముఖ్యాంశాలలో ఒకటి. ఉదాహరణకు అధికరణం (2) (ఎ) ఇలా పేర్కొంటున్నది. వ్యక్తులు, వ్యక్తుల సమూహాలు లేక వ్యవస్థలకు వ్యతిరేకంగా వర్ణ వివక్షని ప్రదర్శించబోమని ప్రతి సభ్యదేశం హామీ ఇస్తుంది. ప్రత్యేకించి హక్కుల విషయంలో తరచు వివక్షకు గురిఅయ్యే మైనారిటీ వర్గాలు ఆదివాసీ తెగలకు చెందినవారి విషయంలో ఇది ప్రాముఖ్యం సంతరించుకుంటుంది.*

*ఐసిఇఆర్‌డిని ఆమోదించడం లేదా అందులో భాగస్వామిగా చేరడం జరిగాక నిర్ణీత గడువులలో ఒక మారు సిఇఆర్‌డికి నివేదిక సమర్పించాల్సిన బాధ్యత సభ్యదేశంపై ఉంటుంది. లేదా సి.ఇ.ఆర్.డి విజ్ఞప్తి చేసే పక్షంలోఒప్పందం అమలుకు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. నివేదిక సమర్పణకు సంబంధించి దేశాలు అనుసరించాల్సిన కొన్ని పద్ధతులుంటాయి.*

*ఒప్పందం క్రింద తమ బాధ్యతలను నెరవేర్చడంలో సభ్య దేశాలకు సహాయపడేందుకు ఐసిఇఆర్‌డి అధికరణం 9,2 లలో పొందుపరిచిన మేరకు సభ్య దేశాలనివేదికలపై పరిశీలన ఆధారంగా పలు సూచనలను సాధారణ సిఫార్సులను సి.ఇ.ఆర్.డి సమర్పిస్తుంది. ఈ సిఫార్సులనే జనరల్ రికమెండేషన్స్ అని కూడా అంటారు.*

*ప్రస్తుతం కమిటీ సమావేశాలు ఏడాదిలో రెండుసార్లు (మార్చి మరియు ఆగష్టు) నిర్వహిస్తున్నారు. జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయాల్లో ఈ సమావేశాలు మూడు నుంచి నాలుగు వారాల పాటు జరుగుతాయి. ఐక్యరాజ్యసమితి సచివాలయం (మానవ హక్కుల హై కమీషనర్ కార్యాలయం) ఈ కమిటీకి తన సేవలు అందిస్తుంది.*

**ఫిబ్రవరి 23-26 తేదీలల్లో భారత ప్రభుత్వం 9 సం॥రాల తరువాత నివేదికను సమర్పించడం జరిగింది. ఆ నివేదిక సారాంశాన్ని పొందుపరుస్తున్నాం.**

వివిధ రూపాల్లో కొనసాగే వర్ణవివక్ష నిర్మూలనకి సంబంధించి 1968లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో భారతదేశం సభ్యురాలిగా పాల్గొన్నది. అప్పటి నుండి సదస్సు 9వ అధికరణం అవసరాలకి అనుగుణంగా 1996 వరకు భారతదేశం నిర్ణీతకాలపు నివేదికల్ని సమర్పించింది. 1996 నుండి జనవరి 2006 వరకు 15వ, 16వ, 17వ, 18వ, 19వ నిర్ణీతకాలపు నివేదికల్ని తగు సమాచారంలో ప్రస్తుత నివేదికలో పొందుపరచడమైనది.

ఈ నివేదిక 2 భాగాలుగా విభజింపబడింది. పార్ట్ 1 లో ప్రజల మరియు భూమికి సంబంధించిన సాధారణ సమాచారము సాధారణ రాజకీయ నిర్మాణము సాధారణ న్యాయపరమైన పని నిర్మాణము ఏ మానవహక్కులు పరిరక్షించబడుతున్నాయో అవి.

మానవహక్కులకి సంబంధించి అందిస్తున్న సమాచారము మరియు సంస్థాపరమైన గతంలో నివేదిక సమర్పించిననాటి నుంచి నేటి వరకు జరిగిన అభివృద్ధి పార్ట్ -2లో సదస్సుకి సంబంధించిన ప్రత్యేక అధికరణం సమాచారం ఉంది.

### పార్ట్ - 1 : సాధారణమైనది

విభిన్నమైన తెగలు, మతాలతో కూడిన 100 కోట్ల మంది ప్రజలకి నిలయమైనది భారతదేశము. భిన్నమైన విశ్వాసాలతో దృక్పథాలతో ఉండి కూడా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య నిర్మాణానికి పునాదులేసిన ఓరిమి కలిగిన సమాజం మనది. అంతర్జాతీయంగా గుర్తించిన మానవహక్కులు మరియు ప్రాథమికమైన స్వేచ్ఛలను దేశంలోని పౌరులందరికీ వివక్షకి తావు లేకుండా అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్న దేశం మనది.

4. భారతదేశంలోని భాషాపరమైన వైవిధ్యతని ప్రతిబింబించే విధంగానే రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ 18 పెద్ద భాషల్ని గుర్తించింది.

5. భారతదేశం 28 రాష్ట్రాలలో 7 కేంద్రపాలిత ప్రాంతాలతో కూడి ఉంది. మతపరమైన, భాషాపరమైన ఆర్థికపరమైన విభిన్నతలతో కూడుకొని ఉన్న భారతదేశం లాంటి దేశంలో మానవహక్కుల ఉన్నతి, పరిరక్షణ ఆచరణ అనేది చాలా క్లిషమైన పని. మానవహక్కుల పరిరక్షణ ఉన్నతి అనేది ఒక పవిత్రమైన బహుముఖ ప్రయత్నంగా కొనసాగాలి. మానవహక్కుల పరిరక్షణ ఉన్నతిలో భాగంగానే

భారతరాజ్యాంగము నిర్మితమైంది. లౌకిక ప్రజాస్వామ్య సోషలిస్టు సర్వాధికార లక్షణాలు కలిగిన భారత రాజ్యాంగము దేశంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికీ ఓటు హక్కుని కల్పించింది. ఇది భారతీయ పౌరులందరికీ ప్రాథమిక హక్కులైన భావ ప్రకటన హక్కు, వాక్ స్వాతంత్ర్యపు హక్కు, విశ్వాసాలు కలిగి ఉండే హక్కు సమావేశపు హక్కు, సంఘాలు ఏర్పాటుచేసుకునే హక్కు, ప్రయాణించే హక్కుని, వ్యాపారం చేసుకునే హక్కుని, వృత్తిని ఎన్నుకొనే హక్కుని కల్పిస్తుంది. జాతి, మతం, కులం, లేక లింగం లాంటి వివక్షలకి తావులేకుండా న్యాయస్థానాల చట్టాలపరిధిలో ఇవి అమలయ్యే విధంగా చూస్తుంది.

వ్యక్తులకు వ్యవస్థాగతమైన రక్షణలు కూడా రాజ్యాంగం ప్రకారం సంప్రాప్తించాయి.భారత సమాజంలోని అణగారిన వర్గాల ప్రాథమిక మానవహక్కుల్ని బలోపేతం చేసేందుకు కొన్ని రక్షణలు కల్పించబడ్డాయి. ఆ క్రమంలోనే జాతీయ మహిళా కమీషన్, జాతీయ అల్పసంఖ్యాక వర్గాల కమీషన్, జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్, జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్‌లు ఏర్పాటుచేయబడ్డాయి. ఈ కమీషన్‌లు చట్టసభలు తీర్మానించిన రాజ్యాంగం కల్పించిన హక్కులను లక్షిత సమూహాలకు అందజేసేందుకు తగు అధికారాలతో అందజేయబడిన బాధ్యతలతో పనిచేస్తాయి. వీరి హక్కులు ఉల్లంఘనలకి గురైన సందర్భాల్లో ఆ వార్తల్ని సుమోటోగా స్వీకరించి విచారణ జరిపే అవకాశం ఈ కమీషన్‌లకి ఉంది. ఈ కమీషన్‌ల నివేదికలపై పార్లమెంటులో చర్చించే అవకాశం ఉంటుంది.

ఈ పనుల వల్ల భారతదేశంలోని అణగారిన వర్గాలైన స్త్రీలు, పిల్లలకి కల్పించబడిన హక్కుల్ని రక్షించుకోవచ్చు. వీటిలో

(అ) ఆర్థిక సంస్కరణలు, స్వేచ్ఛీకరణల కారణంగా మొత్తంగా అభివృద్ధిని మరియు ఆర్థికపరమైన పెరుగుదలని సాధించవచ్చు.

(ఆ) మానవహక్కుల పురోగతిలో భాగంగా ఆరోగ్యం మరియు విద్యలో ఉన్నతికి అవకాశం కలుగుతుంది.

(ఇ) ఉద్యోగితకి ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా దారిద్ర్య నిర్మూలనని సాధించవచ్చు. వ్యవసాయ సంబంధిత మరియు గ్రామీణాభివృద్ధి కోసం ఉద్యమించవచ్చు.

గడచిన శతాబ్దంలో అభివృద్ధి ప్రణాళిక లక్ష్యాల దృష్టి సామాజిక సేవల ఉత్పత్తి నుండి మానవ మనుగడ వైపుకి సారించబడింది. విద్య, ఆరోగ్య రంగాల్లో భారతదేశం తగినంత పురోగతిని సాధించింది. అయినా కూడా నేటికీ గుర్తించదగిన రీతిలో కేంద్ర, రాష్ట్ర మరియు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తేడాలు కనిపించాయి.

1951లో 32.1 సంవత్సరాలుగా ఉన్న ఆయుర్దాయపు రేటు 1997 నాటికి 62.5 సంవత్సరాలుగా రెట్టింపు స్థితిలో ఉంది. 1981లో జన్మించిన 1000 మందికి 115గా ఉన్న మరణాల రేటు 2001 నాటికి జన్మించిన 1000 మందికి 70గా మారింది. అంతేకాకుండా 1951లో 16.6 శాతంగా అక్షరాస్యతా రేటు 2001 నాటికి 62.38 శాతంగా మారింది.

**వర్ణవివక్షా నిర్మూలనా సంఘపు (సిఇఆర్‌డి) పరిశీలనానంతర స్పందనలు**

తన పరిశీలనల తర్వాత సంఘం భారత ప్రభుత్వాన్ని షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగలకి సంబంధించిన సమస్యల వివరాల్ని అందించమని అడగడం జరిగింది.

ఈ సందర్భంలో భారత ప్రభుత్వం 'కులం' వర్ణంతో సమానమైనది కాదని పదే పదే తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడం జరిగింది. అదేవిధంగా ఈ ఒప్పందంలోని ఆర్టికల్ 1లో చెప్పినట్లుగా కులం వర్ణం కంటే తక్కువైనది కూడాకాదు.

నిర్ణీత కాలరీత్యా గతంలో అందజేసిన నివేదికని అనుసరించి భారత ప్రభుత్వం వర్ణం ఆధారంగా వివక్షని పాటించడాన్ని నిషేధించింది. ప్రాథమిక హక్కులకి సంబంధించిన అధ్యయనాన్ని రూపొందించే సమయంలో భారత చార్టర్‌లో సౌకర్యాలని పరిశీలించింది. భారతదేశంలో కూడా వలస పాలకుల పరిపాలన సమయంలో రెండవ ప్రపంచ యుద్ధసమయంలో ప్రపంచదేశాలు దుర్మార్గమైన వర్ణవివక్షని అనుభవించాయి. వివక్షలని నిషేధించే క్రమంలో భారత రాజ్యాంగం వర్ణాన్ని, కులాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. కనుక వీటిని ఒకదానికి మరొకటి పర్యాయపదాలుగా భావించడం జరగలేదు. కులభావన వర్ణంలోనిదే అయినట్లయితే కులాన్ని, వర్ణంతో విడిగా చెప్పడంలో ఎలాంటి అర్థంలేదు. కనుక గత నివేదికలో షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల సమాచారానికి సంబంధించి లేక ఈ సమూహాలకి సంబంధించిన సమస్యల గురించి తెలిపినట్లుగా ప్రస్తుత నివేదికలో తెలుపలేదు. ఈ కమిటీలోని సభ్యుల దయాదాక్షిణ్యాలని బట్టి వారు కోరిన ప్రకారం భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకి సంబంధించిన సమాచారాన్ని సెర్డ్ (సిఇఆర్‌డి) లో సూచించిన ప్రకారం కాకుండా అందిస్తుంది.

ఈ సంఘం పరిశీలన తర్వాత షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డ్ తెగలకి సంబంధించిన సమాచారం ఈ క్రింది విధంగా ఉంది.

1. భారతరక్షణ దళాలు కూడా మానవహక్కుల పరిధిలోకే వస్తాయి. 1992 మానవహక్కుల చట్టంలోని 19వ ఆర్టికల్ ప్రకారం ఈ సంఘం తన విచారణ తాను స్వేచ్ఛగా జరపడము మరియు రక్షణ దళాల మానవహక్కుల ఉల్లంఘనకి సంబంధించిన ఫిర్యాదుల విషయంలో సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని నివేదికని కోరవచ్చు. ఈ చట్టం ప్రకారం కమీషన్ చేసిన సిఫార్సులని సూచించిన 3 నెలల కాలవ్యవధిలో లేక కమీషన్ ఇచ్చిన సమయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి తెలియపర్చాల్సి ఉంటుంది. కమీషన్ తాను చేసిన సిఫార్సులని ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించిన నివేదికని కమీషన్ ప్రచురిస్తుంది. ఈ నివేదిక కాపీని ఫిర్యాదుదారునికి కూడా అందించాల్సి ఉంటుంది.

తీవ్రవాద సంస్థలు చట్టవిర్ధుమైనవిగా ప్రకటించని అల్పసంఖ్యాక వర్గాల వారితో హింసని ప్రోత్సహిస్తున్నట్లుగా ఈ సంఘం పరిశీలించింది. ఏదైనా సంస్థ తీవ్రవాద కార్యకలాపాలకి పాల్పడుతు న్నట్లుగా గమనించడం జరిగినట్లయితే వెంటనే దానిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. చట్ట విరుద్ధమైన కార్యకలాపాల నిరోధక చట్టం 1967 క్రింద అలాంటి అనేక సంస్థలని ప్రభుత్వం నిషేధించింది.

కనుక ఈ సంఘం దారిద్ర్య రేఖకి అడుగున జీవిస్తున్న అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక హక్కుల ఉద్యమానికి అవసరమైన చర్యలని నియమాలని

రూపొందించి ప్రభుత్వానికి తెలియజేసింది. గత నివేదికలో అందుకు సంబంధించిన అనేక ముఖ్యమైన చర్యల వివరాలు ఉన్నాయి. ముఖ్యంగా విద్యారంగం, ఉద్యోగ రంగం మరియు స్వయం ఉపాధికి సంబంధించినవి ఇందులో ఉన్నాయి.

**ప్రాథమిక విద్య అనేది కనీస హక్కు**

భారత ప్రభుత్వం ప్రాథమిక విద్యని అందరికీ కల్పించుటకు పూర్తిగా బద్ధురాలై ఉంది. భారత రాజ్యాంగంలోని అధికరణం 45 ప్రకారం పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యా సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశసూత్రాల్లో పొందుపరుచుకుంది 2002లో జరిగిన 80వ రాజ్యాంగ సవరణ "5 నుంచి 14 సం॥రాల వయసు పిల్లలకి విద్యని ప్రాథమిక హక్కుగా" కల్పించాలని పేర్కొనడం జరిగింది.

ఆ క్రమంలో సర్వశిక్షా అభియాన్ (ఎస్.ఎస్.ఎ) రూపుదాల్చింది. ఈ పథకంలో ముఖ్యంగా బాలికలు, షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి) షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి) పిల్లలపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించాలని పేర్కొనబడింది.

గత దశాబ్ద కాలంగా గ్రామీణ భారతంలో పంచాయితీ రాజ్ వ్యవస్థలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అనేకమైన మార్పులు వచ్చాయి. స్త్రీలు మరియు వెనుకబడిన వర్గాల ప్రజల సీట్లు రిజర్వుచేయబడ్డాయి. వారి నాయకత్వ స్థానాలు కూడా శక్తివంతం చేయబడ్డాయి.

**పనిహక్కు :**

భారత రాజ్యాంగంలోని 39వ అధికరణం పౌరులందరికీ స్త్రీ పురుషులకి సమానమైన పనిహక్కుని కల్పించి జీవనానికి తోడ్పడాలని చెప్తుంది. అధికరణం 41 ప్రకారం రాజ్యం తన ఆర్థికశక్తి స్థాయికి సంబంధించిన పరిమితుల్లోనే పనిహక్కులని కల్పించేందుకు శక్తివంతమైన సౌకర్యాలని ఏర్పాటుచేయాలని చెప్తుంది.

1970-73లో సంభవించిన కరువు కారణంగా దారిద్ర్యం మరియు నిరుద్యోగం నుండి కాపాడుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలితంగా "ఉపాధి హామీ పథకము" వెలుగులో కొచ్చింది. మండలస్థాయి ఆఫీసులో పేరు నమోదు చేసుకున్న 15 రోజుల్లో పనిచేయగలిగిన పెద్దలకు పని కల్పిస్తారు. అలాకల్పించలేని పక్షంలో వారికి నిరుద్యోగ భృతిని కల్పిస్తారు. అనేక అధ్యయనాల ఫలితాలు ఏమంటే భారతదేశంలో పేదరిక నిర్మూలన కోసం అమలులో ఉన్న అన్ని పథకాల కంటే మహారాష్ట్రలో అమలులోకొచ్చిన ఉద్యోగ హామీ పథకం ప్రశంసించదగిన ప్రభావాన్ని చాటింది. ఈ ఉపాధిహామీ పథకం 1987 - 88 సం॥రంలో అమలుపరిచిన ఫలితంగా మహారాష్ట్రలో 7 శాతం నిరుద్యోగం నిర్మూలించబడింది. మహారాష్ట్ర అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరాన్ని బట్టి పని హక్కుని ఉపాధి హామీ చట్టంలో కలిపి జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల్లో అమలుపరచడానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ఆమోదించబడింది.

ఈ చట్టం తిరుగులేని గుర్తింపుని తెచ్చింది. దీని అమలు ఫలితంగా మొదట పని హక్కుకి సంబంధించిన జాతీయ రక్షణ ఏర్పడింది. రెండు ఈ ఉపాధి హామీ పథకం (ఇజిపి) అతికొద్ది సం॥రాలలోనే భారతదేశంలోని గ్రామీణ పేదరికంపై గొప్ప ప్రభావాన్ని చూపింది. దేశంలోని మూడు లక్షలాది మంది ప్రజల ఆర్థిక స్థితికి ఉపాధి ఒక్కటే వారి కనీస అవసరాలైన జీవనహక్కు, ఆహారహక్కు, విద్యాహక్కులని తీర్చడానికి మార్గమౌతుంది.

ఈ చట్టం ప్రకారం గ్రామీణ భారతదేశంలోని ప్రతి పని చేయగలిగిన వ్యక్తికి సం॥రానికి కనీసం 100 రోజులు ఉపాధి కల్పించే అవకాశం క్రమబద్ధీకరించబడిన కనీస వేతనం ప్రకారం ఉంటుంది. పనిఅయిపోయిన 7 రోజుల్లో ఈ వేతనం చెల్లించబడుతుంది.

ఈ చట్టాన్ని భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లోకి 5వ షెడ్యూల్డ్ ప్రాంతాల్లోకి అమలుపరచవచ్చు. దీన్ని అమలులోకి తెచ్చిన 5 సం॥రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో మంచి ఫలితాలు చూడవచ్చు. జిల్లాల్లో దీన్ని మొదలుపెట్టి దుర్భర దారిద్ర్య పరిస్థితుల్లో ఉన్న పేదలకు సాయపడవచ్చు.

ఉపాధి హామీని అమలులోకి తెచ్చేందుకు ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలోపల ఉపాధి హామీ కార్యక్రమాన్ని తయారుచేయాలి. ఈ కార్యక్రమ ప్రధాన లక్షణాలు.

1. ఉత్పాదక పనులు ఆర్థిక, సామాజిక, మరియు పర్యావరణ పరమైన లాభాల పైనే ఆధారపడి ఉంటాయి. ఈ కార్యక్రమాల క్రింద శాశ్వత ప్రాతిపదికగా ఆస్తులు ఏర్పాటయే సామర్థ్యం కలుగుతుంది. ఇది సాంఘిక సమానత్వాన్ని సాధిస్తుంది.
2. ఈ పనులు గ్రామీణ ప్రాంతాల్లో ఉండాలి.
3. సాధ్యమైనంత త్వరలో ఈ కార్యక్రమాలు నైపుణ్యతలేని శ్రామికులకి నైపుణ్యాల శిక్షణల్ని అందివ్వగలవు.
4. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారము పనిని బట్టి వేతనాలు నేరుగా చెల్లించబడతాయి. నైపుణ్యతలేని శ్రామికులను 7 గంటలు పనికి నిర్ణయించిన కనీసవేతనాల ప్రకారం వ్యవసాయ కార్మికులకి రాష్ట్రం చెల్లిస్తుంది.

దరఖాస్తు పెట్టుకున్న 15 రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వము ఆ వ్యక్తులకు ఉపాధిని చూపించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుడు నివసించే గ్రామానికి 5 కిలోమీటర్ల పరిధిలో వీలైనంత దగ్గరగా పని కల్పించాల్సి ఉంటుంది. సంవత్సరంలో 100 రోజులకు నిరుద్యోగ భృతిని ఆ వ్యక్తిపొందవచ్చు.

**సమాచార హక్కు :**

భారత ప్రభుత్వం సమాచారహక్కు 2005 చట్టాన్ని అమలులోకి తెచ్చింది. పరిపాలనలో పారదర్శకతని బాధ్యతని పెంచేందుకు ప్రజోపయోగ రంగాల అధికారుల్ని, వారిఅధికారాల్ని నియంత్రించేందుకు ఈ చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టం 12 అక్టోబరు 2005 నుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టం క్రింద దేశంలోని ప్రతిపౌరునికి సమాచారహక్కు అనేది ప్రాథమిక హక్కుగా మారుతుంది.

ఈ చట్టం క్రింద అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వం ద్వారా

ధన సహాయాన్ని పొందుతున్న సంస్థలు ప్రజా సమాచార అధికారం (పిఆర్ఐ) కి నియమించాల్సి ఉంటుంది. వీరి బాధ్యతగా ఆ సమాచారం ఆయా వ్యక్తుల జీవితం, స్వేచ్ఛలకి సంబంధించినదిగా అయినచో 48 గంటల లోపల లేక 30 రోజుల లోపుల ఆ దరఖాస్తుదారునికి అందించాల్సి ఉంటుంది. గతంలో ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చిన రాష్ట్రాల (మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, ఢిల్లీ) పని విధానంతో ఉత్తేజితులై ఈ చట్టాన్ని ముందుకు తేవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాల వివరాలు పౌరులకి వివరించాల్సి ఉంటుంది. ఈ చట్టం భారతదేశంలో అత్యధిక బాధ్యతాయుతంగా ప్రభుత్వ విభాగాల్ని నిలిపే మైలురాయిగా మిగిలిపోతుంది.

**ఆర్టికల్ -2 :**

ఈ ఆర్టికల్ ప్రకారం సభ్యదేశాల వ్యక్తులపై, సమూహాలపై, సంస్థలపై జాతి వివక్షని చూపరాదు. అన్ని ప్రభుత్వ సంస్థల జాతీయ, స్థానిక చర్యలు వివక్షని ప్రతిబింబించరాదు. అలాంటి చర్యలు జరిగినట్లయితే వాటిపై పునర్విచారణ జరిపించాలి. ఈ ఆర్టికల్ ప్రకారం సభ్యదేశాలు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో వ్యక్తుల మానవహక్కులకి భంగం కలుగకుండా చూడాలి.

ఈ ఆర్టికల్ ప్రకారం ఏర్పాటయిన అనేక సౌకర్యాల ద్వారా భారతరాజ్యాంగం అన్నిరకాల జాతి వివక్షల్ని నిషేధించింది. సమానత్వ భావన అనేది వివక్షా నిర్మూలనకి ముఖ్యమైన అంశము రాజ్యాంగ సిద్ధాంతాలకి అదే కేంద్రమవుతుంది. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం. ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక స్వేచ్ఛలకు ఖచ్చితమైన విధుల్ని రాజ్యాంగంలో 14-17,19-30, 32-35, 38-39ఎ, 41-47 మరియు 51ఎ ఆర్టికల్స్ ద్వారా ప్రసాదించింది.

**ఆర్టికల్ : 3**

ఈ ఆర్టికల్ ప్రకారం భారత ప్రభుత్వం జాతిపరమైన వివక్షల్ని వ్యతిరేకిస్తుంది. వివక్షని నిర్మూలించటానికి అవసరమైన చర్యల్ని తీసుకునేందుకు భారత ప్రభుత్వం ముందుకు వస్తుంది.

అంతర్జాతీయ స్థాయిలో వర్ణ వివక్షల అన్ని రూపాల్ని నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది.

భారతదేశం వర్ణవివక్షకి వ్యతిరేకంగా 2001లో 31 ఆగష్టు నుండి 8 సెప్టెంబర్ వరకు డర్బన్‌లో జరిగిన ప్రపంచ సదస్సులో పాల్గొనడం జరిగింది.

**ఆర్టికల్ : 4**

ఈ ఆర్టికల్ చట్టపరమైన, న్యాయపరమైన, నిర్వహణాపరమైన అన్ని రంగాల నుండి జాతి వివక్షని నిర్మూలించేందుకు సమాచారాన్ని కోరుతుంది. దీనికి సంబంధించి అనేక న్యాయ సౌకర్యాలు ఉన్నాయి. వర్ణవివక్షని నిర్మూలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం జాతి, మతం, కులం, లింగం, జన్మస్థానంలు ప్రాతిపదికగా ఏ పౌరుడు కూడా వివక్షకి గురి కాకూడదు. రాజ్యాంగంలోని 46వ ఆర్టికల్ ప్రకారం అణగారిన, బడుగు వర్గాల ప్రజలని అన్ని రకాల దోపిడీల నుండి, అన్యాయాల నుండి రక్షించాల్సిన బాధ్యత రాజ్యానికి ఉంది.

**ఆర్టికల్ : 5**

ఆర్టికల్ 5 ప్రకారం పౌరులు జాతి లేక రంగు లేక జాతీయతల ఆధారంగా వర్ణవివక్షకి గురికాకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అదేవిధంగా పౌరులకు పౌర మరియు రాజకీయ ఆర్థిక సామాజిక మరియు సాంస్కృతిక హక్కులు కల్పించాల్సిన బాధ్యత గూడా ప్రభుత్వానికి ఉంది. పౌర, రాజకీయ హక్కుల ఒప్పందాలను మరియు అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల ఒప్పందాలకు గౌరవం ఇస్తూ వాటి పరిరక్షణకు కృషి చేస్తుంది.

| | |
|---|---|
| 5 (అ) | న్యాయసహాయంలో పౌరులకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తుంది. |
| 5 (ఆ) | వివక్ష లేకుండా పౌరులందరికీ రక్షణ కల్పిస్తుంది. |
| 5 (ఇ) | ఎన్నికలలో పాల్గొనే హక్కు కల్పిస్తుంది. |
| 5 (ఈ) (i) (iii) | దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు కల్పిస్తుంది. |
| 5 (ఈ) (iii) | జాతీయతని కలిగి ఉండే హక్కు కల్పిస్తుంది |
| 5 (ఈ) (iv) | భాగస్వామిని ఎన్నుకునే, పెళ్ళి చేసుకునే హక్కుకల్పిస్తుంది. |
| 5 (ఈ) (v) | ఆస్తి హక్కునికల్పిస్తుంది. |
| 5 (ఈ) (vi) | వారసత్వపు హక్కుని కల్పిస్తుంది. |
| 5 (ఈ) (vii) | భావ ప్రకటన, మత స్వేచ్ఛలని కల్పిస్తుంది. |
| 5 (ఋ) (vii) | పని హక్కుని కల్పిస్తుంది. |
| 5 (ఋ) (i) | సంఘాలు ఏర్పాటుచేసుకునే హక్కు |
| 5 (ఋ) (ii) | ఇల్లు కట్టుకునే హక్కు |
| 5 (ఋ) (iii) | ప్రజా ఆరోగ్య హక్కు |
| 5 (ఋ) (iv) | చదువుకునే శిక్షణ పొందే హక్కు |
| 5 (ఋ) (v) | సంస్కృతిని పరిరక్షించుకునే హక్కు |
| 5 (ఎ) | బహిరంగ ప్రదేశాలకిప్రవేశించే హక్కు |

**ఆర్టికల్ 6**

ఈ ఆర్టికల్ ప్రకారం తన పరిధిలోని సంస్థలు పాలనా విభాగాల్లో పౌరులపై వివక్షకి తావివ్వకుండా, మానవహక్కుల ఉల్లంఘనకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

**ఆర్టికల్ 7**

ఈ ఆర్టికల్ ప్రకారం ప్రభుత్వం బోధన, విద్య, సంస్కృతి మరియు సమాచారం అందించే రంగాల్లో వర్ణవివక్షకి తావివ్వరాదు. మరియు పౌరుల అర్థంచేసుకునే సామర్ధ్యాన్ని పెంచి వారి మధ్య స్నేహ సౌభ్రాతృత్వాలు వెల్లివిరిచేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

పైన చెప్పిన హక్కుల పరిరక్షణకి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ●

# ఎన్.సి.డి.హెచ్.ఆర్, సాక్షి మానవహక్కుల నిఘాల ప్రత్యామ్నాయ నివేదిక

*సిఇఆర్‌డికి సభ్యదేశాలు నివేదికని సమర్పిస్తున్న సమయంలో ఎన్‌జీవోలు ప్రజాసంఘాలు కూడా ప్రభుత్వ నివేదిక ఆధారంగా ప్రత్యామ్నాయ నివేదికని తయారుచేసి సభ్యులకు అందజేయవచ్చు మరియు సమావేశంలో పరిశీలకులుగా కూడా పాల్గొనే అవకాశం వీరికి ఉంది. భారత ప్రభుత్వం తన నివేదికని సమర్పిస్తున్న సమయాన్ని ఆసరాగా తీసుకుని ఎన్‌సిడిహెచ్‌ఆర్, సాక్షి మానవహక్కుల నిఘా ఐడియస్‌ఎన్, హెచ్‌ఆర్‌ఎల్‌యన్, సోషల్ వాచ్ తమిళనాడు, సిబిజిఎ, ఐడిఇఎయస్, ఐఐడియస్, సఫాయి కర్మచారీ ఆందోళన్ సిడిఆర్ - రాజస్థాన్, ఐ.యస్.ఐ న్యూఢిల్లీ సంఘాలు ప్రత్యామ్నాయ నివేదికను తయారుచేసి కమిటీ సభ్యులకు సమర్పించడం జరిగింది. అంతర్జాతీయ దళిత సాలిడారిటీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో భారతదేశం నుంచి పాల్‌దివాకర్, విన్సెంట్‌మనోహరన్, ఫాదర్ ఆలోసియస్ ఇరుదయం, మంజులా ప్రదీప్, రూత్ మనోరమ, డా॥ ఎస్.డి.జె.యం ప్రసాద్ పాల్గొనడం జరిగింది. అక్కడ సమర్పించిన నివేదిక సారాంశాన్ని ఇక్కడ పొందుపరుస్తున్నాము.*

భారతరాజ్యాంగం పార్ట్ 3లో పొందుపరచిన విధంగా కనీస మానవహక్కులను ప్రాథమిక హక్కులుగా వాగ్దానం చేసింది. పౌరుల ఈ హక్కులకు భంగం కలిగే విధంగా రాజ్యం ప్రవర్తించరాదు. వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛని ఏదైనా చట్టం కానీ, లేక కార్యనిర్వాహక పని కానీ అణచివేతకి గురిచేసినట్లయితే దానిపై సుప్రీంకోర్టులో కానీ హైకోర్టులో కానీ అప్పీలు చేసుకోవచ్చు. అన్నిరకాల వివక్షలని భారత రాజ్యాంగం నిషేధించటం జరిగింది. ప్రగతిశీలమైన చట్టాలు మానవహక్కుల విభాగాలు ఉన్నా కూడా అవి సమర్ధవంతంగా అమలుపరచడం లేదు.

అంటరానితనాన్ని పాటించేవారి ఆలోచనా ధోరణి మారింది. దళితులపై అత్యాచారాలు జరిపే నిందితుల చేతిలో చట్టాలు నిరభ్యంతరంగా ఉల్లంఘించబడుతున్నాయి. విధి నిర్వహణలోని అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు.

సామాజిక సంబంధాల విషయంలోవివక్ష చోటు చేసుకొంటుంది. సామూహిక ఆస్తుల విషయంలో, అందరితో సమానంగా కలిసి తినడం త్రాగడం, స్నానం చేయడం, పూజలు చేసుకోవడం లాంటి విషయాల్లో దళితులు వివక్షకి గురౌతున్నారు. బడులు, గుడులు, బావులు లాంటి సామాజిక ఆస్తులను ఉపయోగించుకునే విషయంలో దళితులు వివక్షకి గురౌతున్నారు. జీవనోపాధి వనరులైన భూమి, నీటి విషయంలో కూడా దళితులకి వివక్ష ఎదురౌతుంది. ప్రభుత్వ యంత్రాంగం కూడా దళితులపై తీవ్ర వివక్ష చూపుతుంది. న్యాయస్థానాల చట్టాలు, ప్రభుత్వ విభాగాలు బ్యాంకులు, ప్రత్యేకంగా పోలీసు విభాగాలు వివక్షతో కూడుకొని ఉన్నాయి. భూమిని పంచడంలో ఋణాలు, ఉద్యోగాలు కల్పించడంలో వివక్ష కనిపిస్తుంది.

మార్చి 2001 నాటికి భారతదేశ జనాభా 102 కోట్ల 85 లక్షలు (53 కోట్ల 21 లక్షలు పురుషులు 49 కోట్ల 64 లక్షలు మహిళలు)వీరిలో 16 కోట్ల 72 లక్షల మంది దళితులు అనగా అంటరాని కులాలు ఉన్నారు. వీరితో పాటు ముస్లిం జనాభాలో క్రైస్తవ జనాభాలో కూడా దళితులు ఉన్నారు. (సుమారుగా 4 కోట్ల 20 లక్షల మంది ముస్లిం దళితులు, 1 కోటి 60 లక్షల మంది క్రైస్తవ దళితులు ఉన్నారు) భారతదేశంలో అంటరానివారిగా వీరిని గుర్తించినా వీరు వేరే మతాల్లో ఉన్న కారణంగా వీరికి రాజ్యాంగ రక్షణలు అందుబాటులోకి రాలేదు.

కులవ్యవస్థ అనేది హిందూ సామాజిక వ్యవస్థ. కులవ్యవస్థలో అసమానత్వం, నిచ్చెనమెట్ల హెచ్చుతగ్గులు పాదుకొని ఉంటాయి. వీరు చెప్పే మానవత్వానికి ఐక్యతకి ఇది భిన్నంగా ఉంటుంది. ఈ నిచ్చెనమెట్ల వ్యవస్థలోని చాతుర్వర్ణ వ్యవస్థలో కులాలన్నీ అగ్రభాగాన ఉంటాయి. దళితులు ఈ చాతుర్వర్ణ వ్యవస్థ నుండి దూరంగా నిలిపివేయబడి దూరంగా వెలివేయబడిన వారిగా అంటరానివారిగా చూడబడుతున్నారు. అన్ని కులాల కంటే హీనులుగా జంతువుల కన్నా నీచంగా మానవహక్కులకు దూరంగా అంటరానివారు పరిగణించ బడుతున్నారు.

మతపరమైన సిద్ధాంతపరమైన అనుభూతుల ప్రకారం దళితులు అన్నిరకాల వివక్షలకి గురౌతున్నారు. సామాజిక చట్రం కూడా దళితులపై అత్యాచారాలు దోపిడి జరిగే దానికి ఊతం ఇచ్చేటట్లుగా పక్షపాత వైఖరితోనే ఉంది. కులదూషణ, శారీరక హింస, స్త్రీలపై లైంగిక హింస, అదేవిధంగా దేవదాసి వ్యవస్థ, దళితుల శ్రమని బేగార్ పేరుతో ఉచితంగా దోపిడీచేయడం, వెట్టిచాకిరి లేక బాలకార్మికులుగా పనిచేయించుకోవడం దళితుల ఆస్తులను నాశనం చేయడం బహిరంగ ప్రదేశాలలో దళితుల ప్రవేశపు హక్కుని నిరాకరించడం లాంటివిగా ఉన్నాయి.

దళితుల (షెడ్యూల్డు కులాలు) సంక్షేమం కోసం, దళితులకు సమానత్వం, న్యాయంను అందించడం కోసం రాజ్యాంగము కొన్ని ప్రత్యేక సదుపాయాలను కల్పించింది. భారత సమాజము కొన్ని వర్గాల ప్రజలకి తరాలుగా కనీసహక్కులు నోచుకోకుండా చేసిన కారణంగా ఆ ప్రజలు సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా వెనుకబడిపోయి ఉన్నారు. కనుక మిగిలిన సమాజానికి, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలకి మధ్య ప్రాథమిక స్థాయిలోనే అంతులేని అంతరాలు నెలకొని ఉన్నాయి. వీటిని తొలగించే క్రమంలో షెడ్యూల్డ్ కులాల (దళితుల) షెడ్యూల్డ్ తెగల (ఆదివాసీ) అభ్యున్నతి కోసం సహాయం అందించాల్సిన అత్యవసరపరిస్థితి ప్రభుత్వానికి ఉందని గుర్తించడం జరిగింది.

**కులవివక్ష మరియు వర్ణవివక్ష**

అన్నిరకాల వర్ణ వివక్షల నిర్మూలన కోసం 1965 డిసెంబర్‌లో ఒక అంతర్జాతీయ ఒప్పందం జరిగింది.

వర్ణం, రంగు, జాతి, పుట్టుకల ఆధారంగా కొందరికి ప్రవేశం కల్పించడం కొందరిని నిరాకరణకి గురిచేయడాన్ని వర్ణ వివక్షగా నిర్వచించడం జరిగింది. దీని ఫలితంగా కొందరికి హక్కులు కల్పించడం కొందరి హక్కుల్ని కాలరాయడం జరుగుతుంది. మానవహక్కుల నిరాకరణకి గురై రాజకీయ ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక రంగాల్లో ప్రజలు వివక్షకి గురవ్వడం జరుగుతుంది. 1996లో సిఇఆర్‌డి కులవివక్ష అంటరానితనంలపై ఒప్పందాలని చేసింది.

కానీ భారత ప్రభుత్వం నేటికీ చలించడం లేదు. డిఎడబ్ల్యూ సంఘం దేశంలోని దళిత స్త్రీల దుస్థితిపై అనేక ప్రశ్నలని లేవనెత్తినా

కూడా సంధానకర్త భారతదేశంలోకి ప్రవేశించనీయడానికి భారత ప్రభుత్వం అంగీకరించలేదు.

**కులవివక్షకి సంబంధించి సిఇఆర్‌డి మరియు ఇతర ఐక్యరాజ్యసమితి విభాగాలతో భారత ప్రభుత్వ వైఖరి**

భారత ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి విభాగాలతో సిఇఆర్‌డితో మానవహక్కుల ఉన్నతి, పరిరక్షణలకి సంబంధిత ఉప సంఘంతో సిఇడిఎడబ్ల్యూ, డబ్ల్యుసిఎఆర్‌లతో కులవివక్ష అనేది ఒక సమస్య కాదని వాదిస్తుంది. అందుకోసం అది ప్రధానమైన ప్రతిపాదనలు పెడుతుంది.

1. కులం అనేది వర్ణం కాదు అని తెలుపుతుంది
2. రాజ్యాంగపరమైన చట్టసమ్మతమైన నిర్మాణాలు సరిపోయి నంతగా కల్పించడం జరిగింది.
3. దీనికోసం బైట శక్తిని కాకుండా అంతర్ శక్తులని సరిపోయినంతగా ఉపయోగించాలి.
4. ఈ సమస్యా పరిష్కారానికి సభ్యదేశాలు పనిచేయాలి.

భారత ప్రభుత్వం నేటికీ 'కులం - వర్ణం' ఒక సామాజిక సమూహంగానే ఉంది కానీ అది వర్ణంలా లేదని తెలుపుతుంది.

**దళిత ఉద్యమము**

1920 - 1950ల మధ్య దళిత ఉద్యమం శక్తివంతంగా ఆవిర్భవించింది. (దళిత ఫాంథర్స్) ఉద్యమం, దళిత మహాసభ, దళిత సంఘర్ష్ సమితి) భారత రాజ్యాంగ నిర్మాణంలో రాజ్యాంగసభ వాదనల్లో దళిత ఉద్యమ ప్రభావం అద్భుతంగా ఉంది.

**ఐసిఇఆర్‌డి ఆర్టికల్ 2**

ఈ ఆర్టికల్ అన్నిరకాల జాతివివక్షల్ని నిర్మూలించి అన్ని వర్గాల మధ్య అవగాహనని పెంపొందించాలని తెలుపుతుంది. దాని ప్రకారం అన్ని వర్గాలు మానవహక్కుల్ని సంపూర్ణంగా సమానంగా అనుభవించే అవకాశం లభిస్తుంది.

**ఆర్టికల్ 2 ప్రకారం భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలు**

ప్రాచీన కాలం నుండి నేటి వరకు భారత సమాజంలోని కొన్ని తరగతుల ప్రజలు ప్రాథమిక హక్కుల నిరాకరణకి గురౌతున్నారని రాజ్యాంగసభ గుర్తించింది. ఫలితంగా ఆ వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని అర్థమయింది. ఆ అవగాహన రాజ్యాంగంలో ప్రతిఫలించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15,17,23,24 మరియు 25(2) (బి)లో సామాజిక రక్షణలు కల్పించబడ్డాయి. ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిషేధించబడింది. దీన్ని ఎవరైనా అతిక్రమించినట్లయితే వాళ్ళు చట్టపరంగా శిక్షించబడతారు కూడా. దీనికి సంబంధించి రెండు తీర్మానాలు చేయబడ్డాయి. పౌరహక్కుల చట్టం 1955 అంటరానితనాన్ని పాటించే వారిపై శిక్షలు ప్రకటించింది. ఆర్టికల్ 25 (2) (బి) హిందూమత సంస్థలు, హిందూ మతంలోని ప్రజలందరికీ ప్రవేశం కల్పించాలని తెలుపుతుంది. హిందూపదం సిఖ్ఖు, జైన, బౌద్ధులని కలుపుకొని ఏర్పడింది. హిందూమతంలోని షెడ్యూల్డ్ కులాల షెడ్యూల్డ్ తెగల ప్రజలకి దేవాలయ ప్రవేశం కల్పిస్తుంది. షెడ్యూల్ కులాల, షెడ్యూల్డ్ తెగల (అత్యాచార నిరోధక) చట్టం 1989, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగలపై జరుగుతున్న అత్యాచారాల నిరోధానికి ఉద్దేశించి ఏర్పాటుచేయబడింది. ఆర్టికల్ 23, వెట్టిచాకిరి నుండి నిర్బంధపు పని నుండి విముక్తిని కల్పిస్తుంది. వెట్టిచాకిరి నిర్మూలనా చట్టం 1976, వెట్టిచారికిలో ఉన్న వారి కోసం అనేక కార్యక్రమాలు తీసుకుంది. ఆ చట్టం ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారి కోసం ఉద్దేశింపబడినదిగా కాకపోయినా వెట్టిచాకిరిలో ఉన్నది అనేకమంది షెడ్యూల్డ్ కులాలకి షెడ్యూల్డ్ తెగలకి చెందినవారే అనేది నగ్నసత్యం.

**దళితులపై వివక్ష - ప్రస్తుత పరిస్థితి :**

సామాజిక శ్రేణిలో దళితులే అత్యంత బాధితులు. విభజన, దోపిడి వారి ముఖాలపై లిఖించబడి ఉంది. బానిసత్వంలో జన్మించి, పేదరికంలో వారు మరణిస్తున్నారు. నేటికీ వారు అణగారిన అశక్తులై జీవిస్తూ సమానత్వం కోసం గొంతెత్తుతున్నారు. సమాజం వారిని నేటికీ దోపిడీకి గురిచేస్తుంది. అక్రమంగా వారికి అన్యాయం చేస్తుంది.

**బలవంతపు వృత్తి - దేవదాసి, జోగిని (దేవుని పేర వ్యభిచారము)**

సమాజంలో నేటికీ దళితుల్లో వెనుకబడిన వర్గాల ప్రజల్లో దేవదాసీ వ్యవస్థ నెలకొని ఉంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు దేవదాసి వ్యవస్థని నిషేధించాయి. దేవదాసీల సంక్షేమానికి వారి పునరావాసానికి అనేక చర్యలు చేపట్టారు. దేవదాసీల సంక్షేమ మరియు పునరావాస చర్యలు అనేక రాష్ట్రాల్లో విఫలమయ్యాయి.

**చేతులతో మలమూత్రాలను ఎత్తిపోయడం**

నేటికీ భారతదేశంలో అనేక ప్రాంతాల్లో అమానవీయమైన మాన్యువల్ స్కావెంగింగ్ కొనసాగుతుంది. ఈ వృత్తిలో ఒట్టి చేతులతో డైలెట్రిన్‌లలోని మలాన్ని తట్టల్లోకి ఎత్తి దూరంగా పారవేసే విధానం కొనసాగుతుంది. 12 లక్షల మంది ఈ వృత్తిలో నేటికీ కొనసాగుతున్నారు. వీరిలో 95% మంది దళితులు ఉన్నారు.

**వెట్టిచాకిరి మరియు బాలకార్మిక వ్యవస్థ**

భారతరాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం 1976 వెట్టిచాకిరిని నిర్మూలనచట్టం క్రింద వెట్టిచాకిరిని నిషేధించటం జరిగింది. ఈ చట్టం ప్రకారం బాల కార్మికులందరికీ వెట్టిచాకిరి నుండి వారి మిగిలి పోయిన అప్పుల నుండి విముక్తులను చేయాలి.వారికి పునరావాసాన్ని ప్రభుత్వం కల్పించాలి. ప్రత్యేకంగా ఈ చట్టం షెడ్యూల్డ్ కులాల షెడ్యూల్డ్ తెగలవారికి సంబంధించినది కాకపోయినా, వీరిలో అత్యధికశాతం మంది షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకి చెందిన వారేననేది కాదనలేని నిజం.

**ఐసిఇఆర్‌డి ఆర్టికల్ - 3**

నివాస స్థానాలు దూరంగా విసిరివేయబడి ఉండటాన్నే అంటరానితనం ఇంతగా సమాజంలో నెలకొని ఉంది. సామాజిక హద్దులకు లోబడే దళితుల ఆవాసాలు ఊరికిదూరంగా ఉంటాయి. కనుకనే దళితులు సులువుగా సాంఘిక బహిష్కరణకి అత్యాచారాలకి గురౌతుంటారు. దళిత ఆవాసాల్లో చెత్తని మురికిని పారవేస్తుంటారు. దైనందిన జీవితంలో నివాసపరమైన విభజన తన ప్రభావాన్ని చూపుతుంది. పిల్లలు కలసి మెలసి ఆడుకోవడంపై కూడా ఇది ఫలితాన్ని చూపుతుంది.

**ఐసిఇఆర్‌డి ఆర్టికల్ - 4**

ఆర్టికల్ 4 ప్రకారం సభ్యదేశాలు వర్ణం, పుట్టుకల ఆధారంగా వర్ణ వివక్షని చూపే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగాలపై సాక్షి మానవ హక్కుల నిఘా 2006లో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టులో వేయడం జరిగింది. దీని ప్రకారం దళితులపై అత్యాచారాలకి సంబంధించిన 14, 452 కేసుల్లో చార్జిషీటు వేయడానికి ఆసల్యం చేయడం జరిగిందని తెలిసింది.

నిజానికి ఎస్.సి /ఎస్.టి అత్యాచార నిరోధక చట్టం క్రింది 30 రోజుల్లో చార్జిషీటు వేయాల్సి ఉంటుంది.

**దళిత పిల్లల విద్యాహక్కు**

గత కొన్ని సంవత్సరాలుగా దళిత పిల్లల పాఠశాల నమోదు శాతం పెరిగింది. విద్య కోసం చూపిస్తున్న ఇష్టం కూడా పెరిగింది. 1999 - 2000 సం॥లో ప్రాథమిక స్థాయిలో ఎస్సీ, ఎస్టీల నమోదు శాతం 92శాతానికి పెరిగింది. కానీ నిజమైన సమస్యగా బడిమానివేసే దళిత పిల్లల శాతం మాత్రం ప్రమాద ఘంటికలు మ్రోగిస్తుంది. ఆధిపత్య కులాల ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల్లో పాఠశాలలు ఉండడం ఆధిపత్య కులాల పిల్లల, తక్కువ కులాల, అల్పసంఖ్యాక వర్గాల పిల్లల్ని శత్రుభావంతో చూడడం కూడా ఇందుకు కారణాలవుతున్నాయి. ఉపాధ్యాయులు కూడా సమాజంలోని కుల సంబంధాల కారణంగా వివక్షాపూరితమైన పద్ధతుల్ని పాటిస్తున్నారని కనుగొనడం జరిగింది. కర్నాటకకి చెందిన బి.కె. అనిత జరిపిన అధ్యయనంలో దళిత విద్యార్థులని "అడవిపిల్లలుగా" పిలవడం వాళ్ళని కొట్టందే నేర్చుకొనరని అనడం వెలుగులోకి వచ్చింది.

**కనీస అవసరాలకి సంబంధించిన నిరాకరణ**

జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే (ఎన్ఎఫ్హెచ్ఎస్)కి సంబంధించిన భారత ప్రభుత్వ సర్వే లెక్కల ప్రకారం (1998-99) దళితులకి మిగిలిన వర్గాల ప్రజలకి అంతరం అధికంగా ఉందని తేలింది. దళితుల్లో భ్రూణహత్యలు (83) శిశుమరణాలు (39) గా మిగిలిన వర్గాల ప్రజల్లో భ్రూణహత్యలు (61) శిశుమరణాలు (22)గా ఉన్నాయని తేలింది. 1988-89లో కనీసం 56శాతం దళిత స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారని తేలింది. 70శాతం స్త్రీల ప్రసవాలు ఇళ్ళలో జరుగుతుంటాయి. వారిలో 1/5 వ వంతు ప్రసవాలు ఆసుపత్రిలో జరుగుతున్నాయి. 3/4 వంతు కంటే ఎక్కువమంది దళిత పిల్లలు రక్తహీనతతో ఉన్నారు. 1/5 నుండి 1/3 వరకు దళిత పిల్లలు జ్వరంతో మిగిలిన 1/4 వంతు ఎఆర్ఐ మరియు డయేరియాతో బాధపడుతున్నారు. 50శాతం దళిత పిల్లలు పోషకాహారలేమితో బాధపడుతున్నారు. దళితుల అధిక అనారోగ్యం, శిశుమరణాలకు వారి దారిద్ర్యంతో, క్రింది తరగతి విద్యాస్థాయితో మరియు ఆరోగ్య సేవలు అందుకోవడంలోని వివక్షకి సన్నిహిత సంబంధం ఉంది.

ఎస్సీ, ఎస్టీ కేసులు అయిన కారణంగా వీటి నమోదు ఆలస్యంగా చేయడం, పైవారి ఆదేశాల ప్రకారం న్యాయసలహా కోసమని వీటిపట్ల అలసత్వం చూపడం జరుగుతుంది. మరిన్ని సాక్ష్యాలు కావాలని, కులధృవీకరణ పత్రాలు కావాలని పోలీసు అధికారులు ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారని తేలింది. పక్షపాత వైఖరితో ప్రభుత్వ యంత్రాంగంలో ప్రధానంగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. తర్వాతి స్థానంలో రెవిన్యూ యంత్రాంగం ఉంటుంది.

**ఐసిఇఆర్డి ఆర్టికల్ 5**

ఈ ఆర్టికల్ అనేక హక్కులు మరియు స్వేచ్ఛని అనుభవించడానికి సంబంధించినది. వర్ణ వివక్షని ఇది నిషేధిస్తూ మరియు నిర్మూలనకి పాటుపడుతుంది. ఆర్టికల్ 5కి సంబంధించిన ఒప్పందంలో చెప్పినట్లుగా వివక్షలకి అతీతంగా హక్కుల స్వేచ్ఛల అమలుకు సభ్యదేశాలు తోడ్పడాలి.

**రాజకీయ ప్రాతినిధ్యాన్ని నిరాకరించకుండా స్వేచ్ఛగా పాల్గొనేలా చేయడం**

1993లో చేసిన 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయితీల్లో (స్థానిక సంస్థల్లో) దళితులకి రిజర్వేషన్లు కల్పించడం అనేది ఇటీవలి దశాబ్దాల్లో జరిగిన చెప్పుకోదగిన గొప్పమార్పు. ప్రతి పంచాయితీలో దళితుల జనాభాని బట్టి సర్పంచ్ పదవులు దళితులకి రిజర్వ్ చేయడం జరిగింది. అదేవిధంగా వాటిలో 1/3 వంతు సీట్లు దళిత స్త్రీలకి కేటాయించడం జరిగింది. ఈ సౌకర్యాలు దళిత నాయకత్వాన్ని పంచాయితీల్లో పెంచడానికి ఉపయోగపడ్డాయి.

**భూమి హక్కులు**

దళితులకి భూమి హక్కులు నిరాకరించడానికి వెనుక కులవ్యవస్థ ఉంది. దీని ప్రభావంతో అనేక రూపాల్లో దుర్మార్గంగా గ్రామస్థాయిలో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతుంది. దీని కారణంగా క్రింది కులాలకి భూమిలేనితనానికి సంబంధం ఏర్పడుతుంది. రాజకీయ నాయకుల ఇష్టంలేని తనంతో అధికారుల అలసత్వంతో, చట్టంలోని లోపాల కారణంగా భూమిని కలిగి ఉన్న తరగతుల అద్భుతమైన తారుమారుచేసే శక్తికారణంగా, పేద ప్రజల మధ్య ఐక్యతలేని కారణంగా తగినంత చొరవచూపని కోర్టుల వైఖరి కారణంగా భూ సంస్కరణల చట్టం అమలులో అనేక ప్రతి బంధకాలు ఎదురైనాయి.

**కుల వివక్ష మరియు ఆహారరక్షణ కార్యక్రమాలు :**

ఆహారహక్కు అనేది భారత రాజ్యాంగం మరియు అంతర్జాతీయ మానవహక్కుల చట్టం ప్రకారం ప్రాథమిక మానవహక్కుగా పరిగణించడమైనది. కానీ దళిత పిల్లల విషయంలో మాత్రం అది అనేక విధాలుగా ఉల్లంఘనలకి గురౌతుంది. ప్రాథమిక స్థాయిలో అధికంగా కనబడుతున్న పాఠశాల మానివేస్తున్న పిల్లల్ని చూసి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భారత ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రకటించింది. దళిత వంటవాళ్ళు ఉన్న సందర్భాల్లో ఆధిపత్య కులాల ప్రజలు వారి పిల్లలకి మధ్యాహ్న భోజన కారియర్లు పంపుతున్నారు. లేకపోతే పిల్లలు మధ్యాహ్న భోజనాలకి ఇళ్ళకి వెలుతున్నారు. లేదంటే దళిత వంటవాళ్ళు వండిన అన్నాన్ని తినవద్దని పిల్లలకి చెపుతున్నారు. తర్వాతి స్థాయిలో ఆధిపత్య కులాల పిల్లల తల్లిదండ్రులు లేక కులాల సభ్యులు స్థానిక యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి దళిత వంటవాళ్ళని తొలగింపచేస్తున్నారు. వారి స్థానంలో ఆధిపత్య కులాల వంటవాళ్ళని నియమిస్తున్నారు.

**స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ ప్రకారం దళితుల బడ్జెట్ కేటాయింపులు :**

దళితుల ఆర్థిక సాధికారత కోసం భారత ప్రభుత్వం శక్తివంతమైన స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ (ఎస్సిపి) ని అమలులోకి తెచ్చింది. భారత ప్రణాళికా సంఘం నిర్వచనం ప్రకారం "షెడ్యూల్డ్ కులాల ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, వాగ్దానాలను నెరవేర్చేందుకు ఏర్పాటుచేయబడిన ఒక విధానపరమైనది. ఇది రాష్ట్ర, కేంద్రస్థాయి ప్రభుత్వ విభాగాలు దేశవ్యాప్తంగా దళితుల ప్రయోజనాలను ఉద్దేశించి ఏర్పాటు చేయబడిన పథకాలను భంగం కలిగించి వాటిని అమలు పరచకుండా ఏటికేడు లక్షల, కోట్లరూపాయలు పక్కన పెట్టడం జరుగుతుంది. ప్రభుత్వపు విభాగాలు అయిన కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సిఎజి), ఎస్సీ, ఎస్టీ కేంద్ర రాష్ట్ర కమీషన్లు దళిత ఉద్యమాలు విధానపరిశోధన సంఘాలు దీని గురించి అడగడానికి పెదవి విప్పడం లేదు. ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్.సి.పి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం జరుగుతుంది.

**లేబర్ మార్కెట్**

లేబర్ మార్కెట్లో దళితుల పట్ల వివక్ష కొనసాగుతుంది. ఆధిపత్య కులాలు దళితుల ఉపాధి అవకాశాలని దెబ్బతీస్తున్నారు. దళిత కులాల ప్రజలు కాలుష్యభరితమైన కొన్ని ఉద్యోగాలకే పరిమితమౌతున్నారు.

(అ) తక్కువ వేతనాలు ఉంటున్నాయి.

(ఆ) పని గంటలు కూడా ఎక్కువగా ఉంటాయి

(ఇ) పనివాళ్ళతో నిర్బంధంగా పనులు చేయిస్తారు. పని ప్రదేశంలో వివక్ష కొనసాగుతుంది.

**ఐసిఇఆర్‌డి ఆర్టికల్ 6**

ఐసిఇఆర్‌డి ఆర్టికల్ 6 ప్రభుత్వాల నుండి శక్తివంతమైన రక్షణనని పరిష్కారాలని కోరుతుంది.

**ప్రభుత్వ బాధ్యత**

సాంప్రదాయబద్ధమైన సామాజిక నిచ్చెనమెట్ల క్రమంలో అడుగున ఉన్న దళితులు అనేక రకాలుగా నష్టపోతున్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన సంస్థల్లో నైపుణ్యత లేదనే కారణంతో దళితులు అనేకరకాల వివక్షలకి గురౌతున్నారు. అవినీతికి, దుర్మార్గమైన అరాచకాలకి పట్టణ, పల్లె ప్రాంతాల దళితులు బాధితులుగా మిగులుతున్నారు. వీటిని ఆరికట్టే బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

**సమాజ, ప్రభుత్వ పక్షపాత వైఖరి**

దళితులపై అత్యాచారాలు జరిపిన వారిని శిక్షించాల్సిన అవసరంలేదన్నట్లుగా సమాజం, ప్రభుత్వం పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తుంది. ఈ విధమైన పక్షపాత వైఖరితో ఉన్న సామాజిక, సాంస్కృతిక విలువల పునాదిని గుర్తించే రాజ్యాంగంలో కొన్ని రక్షణలు దళితుల కోసం ప్రసాదించబడ్డాయి. రోజులు గడుస్తున్నా సమాజం మారుతున్నా దళితుల పట్ల ఈ వైఖరి మాత్రం మారలేదు.

**ఐసిఇఆర్‌డి ఆర్టికల్ 7**

ఈ ఆర్టికల్ ప్రకారం సభ్యదేశాలు, ప్రభుత్వాలు బోధన, విద్యా, సంస్కృతిమరియు సమాచారరంగాల్లో తక్షణమే శక్తివంతమైన చర్యలను తీసుకోవాల్సి ఉంది. లేదంటే ఈ రంగాల్లో వర్ణవివక్ష రాజ్యమేలే ప్రమాదం ఏర్పడుతుంది.

**విద్యా - బోధన - దళితులు, పాఠ్యక్రమాలు**

అధికారిక గణాంకాల ప్రకారం దళితులు ఆదివాసీ కులాలను గుర్తిస్తుంది. కానీ దేశంలో అనేక రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాల్లో దళిత ఆదివాసీలు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు.

సామాజిక చట్రంలో దిగువన ఉన్న కారణంగా పాఠ్యపుస్తకాల్లో వీరి ప్రస్తావన అంతగా కనిపించదు. దళిత మేధావులు తాజాగా వెలువరించిన అభిప్రాయాల ప్రకారం పాఠశాల సిలబస్‌లో దళితుల సంస్కృతి. అనుభవాలు ఆచార వ్యవహారాలు పూర్తిగా నిరాకరణకి గురౌతున్నాయి.

**విద్య సాంస్కృతిక అవరోధాలు**

గ్రామ నిర్మాణంలో ఆధిపత్య కులాలకి దూరంగా విసిరేసినట్లు దళితుల నివాసాలు ఉంటాయి. ఈ భౌతిక నిర్మాణాలు కూడా విద్యని అందుకునేందుకు అవరోధాలుగా నిలుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ పవిత్రత. మైల వంటి విషయాలు ప్రభావితం చేస్తూ ఉన్నాయి. సహజంగానే పాఠశాలలు దళితుల నివాసాలకి దూరంగా ఆధిపత్య కులాల నివాస ప్రాంతాల్లో ఉంటాయి. దళితకులాల పిల్లలు చదువుకుంటే తమకు ప్రమాదమని ఆధిపత్య కులాలవాళ్ళు సాధారణంగా అనుకుంటూ ఉంటారు. ఇవన్నీ దళితుల పాలిట శాపాలుగా పరిణమిస్తున్నాయి.

**సంస్కృతి**

ఆధిపత్య కులాల సాంస్కృతిక విలువలు, ఆచార వ్యవహారాలు దళితులనే కాకుండా నాగరిక సమాజపు సామాజిక సాంస్కృతిక, రాజకీయ రంగాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సాంస్కృతిక విలువలు మత ఆచారాలు శాస్త్రాల నుండి సంక్రమించినవే. దళితులు బలవంతంగా హిందూమత నియమాలని తలకెత్తుకోవాల్సి వస్తుంది. దళితులు, హిందూ పండుగలని జరుపుకుంటున్న వారికి ఎలాంటి లాభం మాత్రం ఉండదు. దళితులతో భౌతిక సాహచర్యం అమంగళం. మలినపూరితం అని ఆధిపత్య హిందూ కులాలు వీరిని దూరంగా పెడతారు. అందుకే దళితుల నివాసాలు ఊరికి దూరంగా ఉంటాయి.

**సమాజం - రాజ్యం - నాగరిక సమాజం - దళితులపాత్ర**

ఆధునిక రాజ్యపాలనలో ఐక్యంగా ఉండాలని కోరుకుంటారు. పౌరులందరూ ఆధునిక రాజ్యంలో పాలనలో, విధాన నిర్ణయాల్లో సమానభాగస్వాములై ఉండాలి. కానీ నిజానికి కులం, ధనం, వర్గంల కారణంగా భారత సమాజంలో ఆధిపత్య కులాల దోపిడీకి, అణచివేతకి దళితులు అల్పసంఖ్యాక వర్గాలు గురౌతున్నారు. ఆధిపత్యకులాలే దేశభవితని నిర్ణయిస్తున్నాయి. కనీస అవసరాలు దళితులకి తీరడంలేదు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నీళ్ళు దళితులకి సక్రమంగా అందడం లేదు.

**సిఫార్సులు :**

అన్నిరకాల వర్ణవివక్షల నిర్మూలనకి సంబంధించిన అంతర్జాతీయ సంఘం (సిఇఆర్‌డి) సభ్యదేశాలకి వాటి సాధారణ సిఫార్సులని వారి జాతీయ విధాన నిర్మాణంలో పాలనలో ప్రత్యేక దృష్టిలో క్రింద చూపినట్లుగా కలుపుకోవాలని తెలుపుతుంది.

1. వర్ణ వివక్షకి గురైన బాధితుల గురించి వారికి అవసరమైన చర్యలకి సంబంధించిన కార్యక్రమాల గురించి సాధారణ ప్రజానీకానికి తెలియజేయాలి.
2. వర్ణ వివక్షకి సంబంధించిన నిర్ణీతకాలపు సర్వేలను తయారుచేయాలి. వర్ణవివక్షకి గురైన సమూహాల ఆర్థిక, సామాజిక పరిస్థితుల్ని లింగ దృక్పథంతో కూడా చూడాలి.
3. అన్ని కార్యక్రమాల్లో ప్రాజెక్టుల్లో నిర్ణయించిన అన్ని చర్యలని, ఆ సమూహాల్లోని మహిళా సభ్యుల బాధితుల అన్ని కోణాల వివక్షని లైంగిక వేధింపుల్ని, బలవంతపు వ్యభిచారాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.
4. మహిళలు ప్రధానంగా వివక్షకి గురౌతున్న, వ్యక్తిగత రక్షణ, ఉపాధి మరియు విద్యారంగాల్ని అనేక కోణాల వివక్షని అరికట్టేందుకు తగుచర్యలు తీసుకోవాలి.
5. మీడియా నిపుణులని పుట్టుక ఆధారంగా వివక్షకి గురౌతున్న వారి వివక్ష గురించి అవగాహనని కల్పించాలి.
6. స్త్రీలు ఎదుర్కొంటున్న వివక్షకి సంబంధించిన గణాంకాలు సేకరించాలి.
7. వివక్షకి గురౌతున్న సమూహాలు ఇల్లు, విద్య, మరియు ఉపాధి వంటి రంగాల్లో వివక్షని నిర్మూలించే, నిషేధించే చట్టాల అమలు చర్యలు చేపట్టాలి.
8. ప్రతి ఒక్కరికీ వివక్షకి తావు లేకుండా సమాన ప్రాతినిధ్యం కల్పించే విధంగా అవకాశాలు కల్పించాలి.
9. ప్రభుత్వ అధికారులకు న్యాయ నిర్వహణాధికారులకు శిక్షణా కార్యక్రమాలని నిర్వహించి వివక్షకి గురౌతున్న సమూహాలకు అన్యాయం జరుగకుండా ఉండేట్లు చూడాలి.

# అన్నిరకాల వర్ణవివక్షా నిర్మూలనపై ఐక్యరాజ్యసమితి సమావేశము (సిఇఆర్‌డి)

## 23-02-07, 26-02-07ల్లో జరిగిన 15వ - 19వ నిర్ణీత నివేదికల సమావేశము

***అన్నిరకాల వర్ణవివక్ష నిర్మూలనపై ఐక్యరాజ్యసమితి కమిటీ సమావేశం జరిగింది. భారత ప్రభుత్వం ఫిబ్రవరి 23 వ తేదీ మరియు 26వ తేదీల్లో సమర్పించిన నివేదికపై చర్చ జరిగింది. ఆ కమిటీ ఇచ్చిన పత్రికా ప్రకటన సారంశాన్ని ఇక్కడ పొందుపరుస్తున్నాము.***

**ఐక్యరాజ్యసమితి - పత్రికాప్రకటన**

### అన్నిరకాల వర్ణ వివక్షా నిర్మూలన సంఘానికి సంబంధించిన భారత ప్రభుత్వ నివేదిక

అన్ని రకాలవర్ణ వివక్షా నిర్మూలన సంఘము 26-02-07

అన్నిరకాల వర్ణ వివక్షల నిర్మూలనలకి సంబంధించిన అంతర్జాతీయ సమావేశం ఆధ్వర్యంలో ఏర్పాటయిన వర్ణ వివక్షా నిర్మూలన సంఘంకి భారత ప్రభుత్వం తన 15 నుండి 19వ నిర్ణీత కాలనిర్ణయ నివేదికలు సమర్పించింది. ఆ నివేదికల్లో వివక్ష నిర్మూలనకి తాను అమలు జరిపిన వాటి గురించి అందించిన సౌకర్యాల గురించి వివరించింది.

ఈ నివేదికల్ని ఐక్యరాజ్యసమితి కార్యాలయం ఉన్న జెనీవాలో భారత ప్రభుత్వ శాశ్వత ప్రతినిధి అయిన స్వాశ్‌పవన్‌సింగ్ పరిచయం చేసారు. భారత ప్రభుత్వం అన్ని రకాల వివక్షల్ని నిర్మూలించేందుకు కంకణబద్ధురాలై ఉంది అని అన్నారు. భారత రాజ్యాంగం అన్ని సందర్భాల్లో కులవివక్షని, వర్ణ వివక్షని నిషేధించిందన్నారు. వివక్ష గురించి తెలిపి దాని నిర్మూలనకి సంబంధించిన అవసరమైన కార్యక్రమాన్ని రూపొందించుకున్నామని అన్నారు.

భారత ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ అయిన గులామ్ ఇ. వాహన్ వాటి ఈ నివేదికల పరిచయాన్ని కొనసాగిస్తూ "భారత రాజ్యాంగం దేశంలోని పౌరులందరికీ సామాజిక ఆర్థిక మరియు రాజకీయ న్యాయాన్ని సమస్థాయిని అవకాశాల్ని సౌభ్రాతృత్వాన్ని గౌరవాన్ని అందించి తద్వారా జాతి సమైక్యతకి పాటుపడుతుందన్నారు. సామాజిక న్యాయం అనేది సమాజంలోని పేదల, బలహీనవర్గాల అవకాశాలు లేని అణచబడ్డ తరగతుల బాధల్ని నివారించే ఒక శక్తివంతమైన ఆలోచన సామాజిక న్యాయసాధనతో ఈ తరగతుల వారు ఆత్మగౌరవంతో తమ జీవితాన్ని గడపగలుగుతారు. సామాజిక న్యాయం అనేది సామాన్యమైన ఆలోచన కాదు. సామాజిక మార్పులో అది శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తూ పేదల బాధలకి శాంతి కలిగిస్తూ సమాజానికి విస్తృతమైన పరిధిలో మంచి ఫలితాలని కలుగచేస్తుంది.

సమావేశంలోని 1వఅధికరణంలోభారత ప్రభుత్వం వివక్షకి సంబంధించిన సందర్భంలో కులాన్ని ఎందుకు చేర్చలేదని ప్రశ్నించడం జరిగింది. దానికి బదులుగా మిస్టర్ గులామ్ భారతీయ కులవ్యవస్థ అనేది పునాది నుండి వర్ణానికి సంబంధించినది కాదనే సత్యం జగమెరిగినదే అని అన్నాడు. రాజ్యాంగంలో వివక్షకి సంబంధించిన సందర్భంలో కులం, వర్ణం వేర్వేరుగా సూచించ బడినాయి. కానీ కులం, వర్గం ఒకటి మాత్రమే కాదు అని తెలిపారు. తక్కువగా చూడడం అనేది కులం మరియు వర్ణవివక్షకి సంబంధించినదేనని ఒప్పుకోవడం జరిగింది.

విద్యావేత్త అయిన దీపాంకర్ గుప్తా నివేదిక గురించి మాట్లాడుతూ కులం, వర్ణం రెండూ సమానం కాదని సామాజిక కారణాలు తెలిపారు. ఒకే తరగతిలోని కులాల మధ్య కూడా సరైన సంబంధాలుండవని అంతే కాకుండా తక్కువగా చూడడం మరియు కులం ఒకటి కాదని అన్నాడు. కుల చట్రంలో ప్రజలు అనేక రకాలుగా తక్కువగా చూడబడతారు. కులవ్యవస్థలో ప్రజలు కులంలోనే వారివంశాన్ని దాటి బైట పెండ్లి చేసుకోగలుగుతారు.

ప్రాథమిక పరిశీలన అనంతరం ఈ సంఘంలో భారత ప్రభుత్వ సంధానకర్తగా ఈ సంఘ నిపుణునిగా వ్యవహరించిన విలోస్ అలెగ్జాండర్ సిసిలియనోస్ ప్రభుత్వ ప్రతినిధి సంఘ ప్రయత్నానికి , ప్రశ్నలకి ఇచ్చిన సమాధానాలకి కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన ఆర్టికల్ 1, పేరాగ్రాఫ్ 1 లోని ప్రత్యేక చర్యలని ప్రస్తావించారు. కానీ ప్రభుత్వ ప్రతినిధి సంఘం షెడ్యూల్డు కులాల, ఆదివాసీలకి సంబంధించిన సమాచారం తగినంతగా ఇవ్వలేదన్నారు. సంఘం దగ్గర డజన్ల కొద్దీ నివేదికలున్నాయని అనేక ఎన్‌జీవోలు కూడా కులవివక్షపై అనేక ప్రశ్నలు సంధించాయని అయినా తగు సమాచారం రాలేదన్నారు. మా దగ్గర కోట్ల మంది ప్రజలకి సంబంధించిన విస్తృతస్థాయి సమాచారం ఉందని సిసిలియా నోస్ అన్నారు. అనేక మంది నిపుణులు దళితులపై వివక్ష గురించి లేక అంటరానితనం గురించి ఆ ప్రాంతాల గురించి, భూమిని సంపాదించుకోవడంలో నిరాకరణ గురించి, జీవనోపాధిని పొందటంలో వివక్ష గురించి ప్రశ్నించారు. దళిత స్త్రీలపై జరుగుతున్న నేరాల గురించి ఒక నిపుణుడు ప్రత్యేకంగా ప్రస్తావించాడు.

భారత ప్రభుత్వ ప్రతినిధి బృందంలో జెనీవాలో ఐక్యరాజ్య సమితిలోని భారత సిబ్బందిని సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ప్రతినిధుల్ని, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలని సభ్యుల్ని కలుపుకొంది.

**భారత ప్రభుత్వ నివేదిక**

భారత ప్రభుత్వం సమర్పించిన 15 నుండి 19వ నిర్ణీతకాల నివేదికల్లో ఒక డాక్యుమెంట్ "భారతదేశం సహనశీలమైన సమాజమని, ఐక్యతతో కూడిన దేశమని తెలిపింది. అంతర్జాతీయంగా గుర్తించిన మానవహక్కులు మరియు ప్రాథమికమైన స్వేచ్ఛలను దేశంలోని పౌరులందరికీ వివక్షకి తావు లేకుండా అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్న దేశం అని తెలిపింది. సెర్డ్ సంఘం భారత ప్రభుత్వాన్ని షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకి సంబంధించిన సమాచారాన్ని తెలియపరచమని అడిగింది. ఆ సందర్భంలో భారత ప్రభుత్వ ప్రతినిధి సంఘం కులం, వర్ణం సమానమైనది కాదని తెలిపారు.

నెదర్లాండ్స్‌కి చెందిన దళిత నెట్‌వర్క్ సునామీ తర్వాతి పునరావాస కార్యక్రమాల్లో దళిత జాలర్ల పట్ల వివక్ష ప్రదర్శించబడిందని పేర్కొంది. ఇవంత పేర్కొనదగినవి కాదని ప్రభుత్వ ప్రతినిధి సంఘం స్పందించింది.

27-12-06న భారతప్రధానమంత్రి భారతదేశంలోని అంటరానితనం దక్షిణాఫ్రికాలో నిర్లక్ష్యం చేయబడిన జాతుల పై పాటించే అంటరానితనం రెండూ సమాంతరంగా ఉన్నాయి" అని తెలిపారు. ప్రధాని తెలిపింది సామాజిక వివక్ష గురించే కానీ, వర్ణవివక్ష గురించి కాదని, మేము మా దేశంలో ఎలాంటి వర్ణ వివక్షలకి తావివ్వం అని భారత ప్రతినిధి సంఘం తెలిపింది.

**సెర్డ్ (సిఇఆర్‌డి) నిపుణులు విచారణ సమయంలో వేసిన ప్రశ్నలు ముఖ్యమైన వాంగ్మూలాలు :**

ఈ సంఘానికి న్యాయవాదిగా దేశ సంధానకర్త అయిన మిస్టర్ లినోస్ అలెగ్జాండర్ సిసిలియానోస్ ప్రభుత్వ ప్రతినిధి సంఘపు వ్యాఖ్యలపై తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. కులవివక్ష అనేది వర్ణ వివక్షకి సంబంధించినదేనని ఈ సమావేశంలో తెలిపారు. అంటరానితనం అనేది అపార్థీడ్ (నిర్లక్షితసమాజా) లకి సమానమైనది అని ప్రధాని తెలిపిన విషయం చారిత్రాత్మక ప్రకటన అని అన్నారు. ప్రభుత్వ ప్రతినిధి సంఘం మాత్రం దీన్ని చాలా సులభంగా తీసుకొంటున్నట్లుగా కనిపిస్తుందన్నారు.

ప్రభుత్వ సంధానకర్త అయిన సిసిలియానోస్ మిగిలిన సంఘనిపుణులు అందరూ కులం, వర్ణం సమానమైనది కాదని భావించారు. కానీ ఈ సమావేశం అన్ని రకాల వివక్షలని వర్ణ వివక్షలతో పాటు మిగిలిన తరగతులపై చూపే వివక్షల్ని పర్యవేక్షిస్తుంది అన్నారు. రాజ్యాంగం మరియు దానికి సంబంధించిన చట్టాలు అంటరానితనాన్ని నిషేధించాయి. అని దేశ సంధానకర్త సిసిలియనోస్ తెలిపారు. కానీ నేటికీ వివక్ష కొనసాగుతుందన్నారు. "మూర్ఖంగా నేటికీ కొనసాగుతున్న ఈ దురాచారాన్ని ఎన్‌జీవోలు ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సంస్థలు విస్తృతంగా నమోదుచేశారని తెలిపారు.

కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రాజ్యాంగేతర శిక్షలు వేయడం ఆ జంటల్ని చంపడం, లేక వారి బంధువులని చంపడం, మానభంగం చేయడం, మరి ఇతర శిక్షలు వేయడం, చేతులతో మలాన్ని ఎత్తివేయించడం కారణంగా దళితులకి అనేక ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఎదురౌతున్నాయని రక్తహీనత, డయేరియా చర్మవ్యాధులు రెస్పరేటరీ, ట్రకోమాలాంటి వ్యాధులు కలుగుతున్నాయి.

దళిత మహిళలు కులం, లింగంపరంగా రెండురకాల వివక్షలకి గురౌతున్నారని జోగినీల పేర బలవంతపు వ్యాధులకి గురౌతున్నారు. అంటరానితనాన్ని పాటించడం కారణంగా, ఇండ్ల దగ్గర పాఠశాలల్లో ప్రభుత్వ సేవల్లో బహిరంగ ప్రదేశాల్లో నీటి వనరుల దగ్గర దళితులు వివక్షకి, నిరాకరణకి గురౌతున్నారు. దళితులు స్వంత ఆస్తుల నుండి నెట్టివేయబడుతున్నారు. దళితులు నష్టపరిహారం పొందకుండానే నిర్వాసితులౌతున్నారు. రిజర్వేషన్ కోటా విధానం ఉన్నప్పటికీ దళితులు రాజకీయ హక్కుల నిరాకరణకి గురౌతున్నారు. దోపిడి, లైంగిక అత్యాచారం, మానభంగం లేక ఇతర అమానవీయ చర్యల నుండి దళితులు రక్షణ పొందే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసులు దళితులకి రక్షణ కల్పించడంలేదు. దేశ సంధానకర్త మరింత విస్తారంగా ఇలాఅన్నారు.

ప్రత్యేకంగా హింస నుండి దళితులు రక్షించబడే విధంగా జాతీయ పోలీసు సంఘం, మరియు సుప్రీంకోర్టు జడ్జిని మార్గదర్శకాలని అమలుపరచడంలో తీసుకొన్న చర్యల గురించి నేను తెలుసుకోవాలను కొంటున్నాను. లభిస్తున్న ఇతర అన్నిరకాల ఆధారాల ప్రకారం పోలీసులు, ఇతర ప్రభుత్వ అధికారులు దళితులపట్ల వివక్షని, పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని తెలుస్తుంది.

దళిత కులాలు నేటికీ న్యాయాన్ని పొందేందుకు న్యాయ పరిష్కారాలని సాధించుకొనేందుకు నేటికీ సమస్యలని ఎదుర్కొంటున్నారని తెలుస్తుంది. రాజ్యాంగం ప్రసాదించిన సౌకర్యాలని కులవివక్షని నిషేధించే చట్టాలకి మరియు ఆచరణకి నిజ జీవన పరిస్థితులకి మధ్య అంతులేని అంతరాలు ఉన్నాయని అర్థం అవుతుంది.

ఈ అగాధాన్ని పూడ్చేవిధంగా షెడ్యూల్డ్ కులాలపై జరిగే అత్యాచారాల నిరోధానికి జాతీయ మానవహక్కుల కమీషన్ 2004 నివేదిక చేసిన సిఫార్సులని ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలుస్తుంది. దళితులు విద్యకోసం రాజకీయ సాధికారత కోసంమానవహక్కుల విద్యని విస్తృతంగా అందించాలని అందుకు అవసరమైన చర్యలని తీసుకోవాల్సిన ముఖ్యమైన అవసరంఉంది.

**(సిఇఆర్‌డి) సంఘపు నిపుణుల కొన్ని సంబంధిత వ్యాఖ్యలు**

సామాజిక చట్రంలో దళితుల పరిస్థితి మిగిలిన దేశాలతో పోల్చితే చాలా వెనుకబడి ఉంది. (మెస్. ఫాటిమాటా - బెంటా విక్టోరిఢా వైస్ ఛైర్‌పర్సన్). వర్ణం అనేది కులం కాదని చెప్పవచ్చు. కానీ కులానికున్నది వర్ణ దృక్పథం కాదు కానీ కులానికి వర్ణానికున్న వివక్షకి దగ్గరితనం ఉంది. ప్రతిసారీ ఎందుకు కులం గురించి మాట్లాడు కోవాల్సి వస్తుందో తెలియడం లేదు. ఇండియా ప్రతిసారి ఎందుకు దీన్ని గురించి మాట్లాడడానికి వ్యతిరేకిస్తుందో తెలియదు. (మిస్టర్ అలెక్సీ యస్. అవ్‌టోనో మౌల్సద్)

దళితుల సందర్భంలో ఇది వివక్షకి సంబంధించిన నిజమైన ప్రశ్న. ప్రత్యేకించి న్యాయ పరిధిలో ఈ సమస్యలకి భారత ప్రభుత్వ ప్రతినిధి బృందం ఎలాంటి సమాధానం ఇస్తుందో తెలుసుకోవాలను కుంటున్నాను. స్థానిక పరిధిలో అధికారాల దుర్వినియోగం విప్లవాత్మకమైన చర్యలు తీసుకోనట్లయితే ఈ సమస్యలని పరిష్కరించలేము.

*(మిస్టర్ చెంగుయాన్‌టంగ్)*

ఆఫ్రికా సమాజాల్లోని ఈ సమస్య గురించి మాకు తెలుసు. ఏ సమాజం గూడా ఇది నిజాయితే పునాదిగా ఆవిర్భవించి చెందని చెప్పలేదు. వారి సిద్ధాంతాన్ని నిజాయితీ లేని ఆజ్ఞలు అతిక్రమించ బోతుంటాయి. కులం విషయంలో మరింత ముఖ్యమైన అంశం. అధికారుల వైపు మనం చూస్తే వారందరూ అగ్రకులాల వాళ్ళు అయి ఉంటారు. ఇది ఆఫ్రికాలో కూడా ఉంది.

*(మిస్టల్ కోకోయు మావెనా ఐకా కను)*

ఈ రోజు ఒక కొత్త విషయాన్ని నేను వినలేకపోయాను (సోమవారం) ఆఫ్రికా లాగే భారతదేశంలో కూడా వివక్ష ఉంది అన్నారు. కానీ ఇది అంతర్జాతీయ మానవహక్కుల ఉల్లంఘనగా నేను భావిస్తాను.

*(మిస్టర్ లూయిస్ వాలెన్సియా రోడ్రిగ్జ్)*

ప్రొఫెసర్ గుప్తా మాటల్ని సిఇఆర్‌డి కమిటీలోని అనేకమంది నిపుణులు వ్యతిరేకించారు. భారత సమాజం కులం ఆధారంగా నడవడంలేదని బాలకార్మికులు లాంటి ఇతర సామాజిక సమస్యల కారణంగానే దారిద్ర్యం అనేక కులాల్లో ఉందని కేవలం దళితుల్లోనే అధికొనసాగుతుందనేది అబద్ధం అని, గుప్తా అన్నారు. తెల్లవాళ్లు నల్లవాళ్ళని పెళ్ళి చేసుకొంటే పిల్లలు సగం తెలుపు సగం నలుపుగా పుడతారు. కనుక వారికి కులం వర్ణం ఉండదు. మీరు ఎన్.జీ.వోల మాట వింటున్నారు కానీ మీరు విద్యావంతుల మాట వినండి. షెడ్యూల్డ్ కులాల వారు (దళితులు) అధికారుల నుండి త్రోసివేయబడిన వారు కాదు అని గుప్తా అన్నారు. ●

# భారతదేశం సమర్పించిన నివేదికపై అన్నిరకాల వివక్షల నిర్మూలనపై ఐక్యరాజ్యసమితి కమిటీ చేసిన పరిశీలనలు, సిఫార్సులు

*ఫిబ్రవరి 23, ఫిబ్రవరి 26 - 2007లో జరిగిన 1796వ, 1797వ సమావేశాల్లో భారతదేశం సమర్పించిన 15,16,17,18,19వ నిర్ణీతకాల నివేదికల్ని, అన్నిరకాల వివక్షల నిర్మూలనపై ఏర్పాటుచేయబడిన ఐక్యరాజ్యసమితి సంఘం పరిశీలించి కొన్ని సూచనలు చేసింది. ఐక్యరాజ్యసమితి చేసిన కొన్ని పరిశీలనల్ని, సిఫార్సులని ఇక్కడ పొందుపరుస్తున్నాము.*

షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలు సమానమైన హక్కుల్ని పొందేటట్లు రాజ్యం కల్పించిన ప్రత్యేక సౌకర్యాలని, కేంద్రంలో రాష్ట్రంలో ప్రజాసేవల్లో కొన్ని సీట్లు రిజర్వేషన్ కోటాలో భారత ప్రభుత్వం అందివ్వడాన్ని స్వాగతించింది. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలు సంస్థల్ని స్థాపించుకునే సమయంలో వివక్షతకి తావివ్వకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అత్యాచార నిరోధకచట్టం (1989) షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలపై జరిగే అత్యాచారాలని నిరోధించే చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ఇంతవరకు ప్రభుత్వం తీసుకున్న చట్టపరమైన చర్యలను సమర్థిస్తూ ఈ క్రింది సిఫార్సులను జారీ చేసింది.

### సంబంధిత ఉత్తర్వులు :

ఐసిఆర్‌డి ఆర్టికల్ 1లో చెప్పిన రీతిలో కాకుండా కులం ఆధారంగా ఏర్పడే వివక్షపై ప్రభుత్వ వైఖరి భిన్నంగా ఉన్నట్లు కమిటీ అభిప్రాయపడింది. భారత ప్రతినిధిబృందంతో ఈ సంఘం తన అభిప్రాయాలను పంచుకున్న తర్వాత సాధారణ సిఫార్సు సంఖ్య 29 విధంగా "పుట్టుక లేక వంశం ఆధారంగా చూపబడే వివక్ష సామాజిక విభజన ప్రకారం కొన్ని సమూహాల సభ్యులు ఎదుర్కొంటున్న వివక్ష, కుల సంబంధమైన విధానాల ప్రకారం లభిస్తున్న అధమస్థాయి లేక అందరితో సమానమైన రీతిలో హక్కుల్ని అనుభవించలేకపోవడం జరుగుతుంది అని చెప్పిన వివరణకు కమిటి కట్టుబడి వుంది. **కనుక 1వ అధికరణంలో చెప్పినట్లుగా కులం ఆధారంగా వివక్ష వివక్షల నిర్మూలన కమిటీ పరిధిలోకి వస్తుంది.**

సభ్యదేశాలు సమర్పించిన నివేదికలో సమాచారం తగినంతగా లేదని ఈ సంఘం పేర్కొంది. వర్ణ వివక్షకి వ్యతిరేకంగా అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంఘం పేర్కొంది. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలు ఈ సమావేశం (ఆర్టికల్ 2 మరియు5)లో వాగ్దానం చేసిన హక్కుల్ని అనుభవించేటట్లుగా ప్రభుత్వం చూడాలని ఈ సంఘం పేర్కొన్నది.

"పైన పేర్కొన్న న్యాయపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోని సభ్యదేశాన్ని, ఈ సంఘం తదుపరి నిర్ణీత కాల నివేదికలో సంపూర్ణంగా **వివరణాత్మక సమాచారంతో రావలసిందిగా కోరింది. వివక్షకి వ్యతిరేకంగా తీసుకొన్న అవసరమైన చట్టపరమైన చర్యల్ని వాటి అమలుకు సంబంధించిన కులం, తెగ, లింగంల ఆధారంగా గ్రామీణ, పట్టణ ప్రాంత జనాభా వివరాల్ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలకి వాగ్దానం చేసిన హక్కుల్ని కల్పించడానికి, సభ్యదేశం, దేశంలో వివక్షకి గురౌతున్న వారి లెక్కల్ని అందించాలని, ఈ సమూహాల ప్రజలు జీవన హక్కుల్ని పొందేందుకు రాష్ట్ర, జిల్లాల బడ్జెట్‌లో కేటాయింపులు జరిపి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరింది."**

భారత రాజ్యాంగంలోని 17వ అధికరణంలో అంటరానితనాన్ని నిషేధించిన వైనాన్ని ఈ సంఘం గుర్తుచేసింది. గ్రామీణ ప్రాంతాల్లో మూర్ఖంగా దళితుల్ని విభజించిన పరిస్థితిని దేవాలయాలకి ఇల్లు కట్టుకోవడానికి, ఆసుపత్రులకి, విద్యకి, నీటివనరులకి, బజారులకి ఇతర బహిరంగ ప్రదేశాలకి దళితుల్ని, నిరాకరించడాన్ని ఈ సంఘం ప్రత్యేకంగా పేర్కొంది (ఆర్టికల్ 3 మరియు 5)

**"గ్రామీణ ప్రాంతాల్లో పౌరహక్కుల పరిరక్షణ చట్టం (1955)ని సక్రమంగా అమలుపరచాలని ఈ సంఘం సభ్యదేశానికి సూచించింది. అంటరానితనాన్ని పాటించే వారికి కఠిన శిక్షలు విధించాలని, పాఠశాలల్లో నివాసప్రాంతాల్లో వివక్షకి, విభజనకి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, గుడి, ఆసుపత్రి, నీటివనరులు, మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో దళితులకు ప్రవేశాన్ని, సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించాలని ఈ సంఘం ఆదేశించింది."** షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజల్ని పోలీసులు వివక్షాపూరితంగా నిర్బంధించడం హింసించడం మరియు చట్టానికి అతీతంగా చంపడం, మతపరమైన అల్లర్లలో ఈ సమూహాల ప్రజలకి రక్షణ కల్పించడంలో తరచుగా విఫలమవ్వడం కనిపిస్తుంది.

**షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలకి వివక్షలేని రీతిలో సమర్థవంతంగా రక్షణ కల్పించాలని ఈ సంఘం సభ్యదేశానికి తెలియపర్చింది. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల (అత్యాచార నిరోధక) చట్టం (1989) అమలుపై పోలీసు, న్యాయమూర్తులు మరియు న్యాయవాదులకి శిక్షణ ఇవ్వడాన్ని చట్టబద్ధం చెయ్యాలి. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాల్ని నియంత్రించడంలో చట్టం అమలులో కర్తవ్య నిర్వహణలో అలసత్వం చూపిన పోలీసు, న్యాయాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియపర్చింది.**

దళిత మహిళలపై జరుగుతున్న అత్యాచారాల సంఖ్య ప్రమాద ఘంటికల్ని మ్రోగిస్తుంది. వీటిలో ఆధిపత్య కులాలకి చెందిన పురుషుల నేరాలే అధికంగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా మానభంగం మరియు లైంగిక దోపిడీలు దళిత ఆదివాసీ మహిళలపై జరుగుతున్నాయి. ఈ మహిళలు పథకం ప్రకారం వ్యభిచారంలోకి నెట్టబడుతున్నారు. (ఆర్టికల్ 5 (బి))

**దళిత మరియు ఆదివాసీ మహిళల్ని లైంగిక హింసకి దోపిడీకి గురిచేస్తున్న నేరగాళ్ళని విచారించి కఠినంగా శిక్షించాలని ఈ సంఘం సభ్యదేశాలకి తెలియపరిచింది. బాధితులు ఈ ఘటనల్ని ఫిర్యాదు చేసేందుకు పోలీసులు, న్యాయాధికారులు సహకరించకుండా నిరోధిస్తున్నారు. నేరపూరితమైన ఇలాంటి చర్యల్ని అరికట్టే రీతిలో నివారణచర్యలతో కూడిన పోలీసు శిక్షణని, ప్రజా అవగాహన ప్రచారాల్ని**

చేపట్టాలి. బాధితులకి న్యాయపరమైన, వైద్యమరియు మానసిక స్థైర్యాన్ని అదేవిధంగా నష్టపరిహారాల్ని కల్పించాలి. సభ్యదేశాలు పౌరహక్కుల పరిరక్షణా చట్టం (1955)లోని 12 వ సెక్షన్ ప్రకారం బాధితుల్ని స్పందింపచేసే నియమాల్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఈ సమస్యల్ని తెలియజెప్పేందుకు ప్రత్యేక న్యాయస్థానాల్ని ఏర్పాటుచేయాలి.

రిజర్వేషన్ విధానాన్ని అమలుచేయాలని ఈ సంఘం సభ్యదేశాలని కోరింది. షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల అభ్యర్థులు స్వేచ్ఛగా ఓటు వేసేవిధంగా ఎన్నికల్లో నిలబడేటట్లుగా చూడాలని ఎన్నికల్లో రిజర్వేషన్ కోటాని సక్రమంగా అమలుచేయాలని తెలిపింది. సామాజిక పద్ధతులుగా చలామణి అవుతున్న పవిత్రత, మైల లాంటి నమ్మకాల్ని దళిత, దళితేతరుల మధ్య వివాహాలు కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై జరుగుతున్న హింసని ఈ సంఘం సభ్యదేశాలతో ప్రస్తావించింది. నేటికీ జరుగుతున్న బాల్యవివాహాలు, వరకట్నం, జోగిని దురాచారాల్ని సంఘం గుర్తించింది (ఆర్టికల్ 5 (డి) మరియు 5 (బి)).

బాల్యవివాహాల నిషేధం వరకట్న నిరోధక చట్టం (1961) జోగినీ దురాచార నిరోధక చట్టంలను శక్తివంతంగా అమలుచేయాలని ఈ సంఘం సభ్యదేశాలని కోరింది. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై జరుగుతున్న హింసని కఠినంగా నిరోధించాలని, ఆ జంటలకు పునరావాసం కల్పించాలని కోరింది. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని పేర్కొంది. ఇలాంటి నేరపూరిత చర్యలని నివారించే కార్యక్రమాల్లో భాగంగా పోలీసులకు న్యాయవాదులకు న్యాయమూర్తులకు రాజకీయ నాయకులకు, ఉపాధ్యాయులకు మరియు ప్రజలకి శిక్షణ మరియు అవగాహన ఏర్పాటుచేయాలి.

ఆధిపత్య కులాల వారు దళితుల్ని భూముల్లోకి రానివ్వకుండా అడ్డుకొంటున్న చర్యల్ని ఈ సంఘం సభ్యదేశాలతో ప్రస్తావించింది.

ఈ సంఘం సభ్యదేశాలకి దళితుల్ని ముఖ్యంగా దళిత స్త్రీలని భూముల్లోకి అడుగుపెట్టనివ్వకుండా చేస్తున్న ఆధిపత్య కులాల చర్యల్ని నిరోధించాలని సిఫార్సు చేసింది. నిందితులపై షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల (అత్యాచార నిరోధక) చట్టాన్ని ప్రయోగించాలని ఆదేశించింది. ఇస్లాం, క్రైస్తవ, బౌద్ధ, సిక్కు మతాల్లోకి మారిన దళితులు వివక్షకి గురికాకుండా చూడాలని సంఘంతెలిపింది. ఇతరమతాల్లోకి మారిన షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలకుఅవసరమైన చర్యలు, సౌకర్యాలు కల్పించాలని ఈసంఘం సభ్యదేశాలకి సిఫార్సు చేసింది.

చేతులతో మలమూత్రాలు ఎత్తివేసే పాకీపనివాళ్ళు, బాలకార్మికుల అనారోగ్య పరిస్థితుల్ని వెట్టిచాకిరిని తొలగించాలని సంఘం కోరింది.

కనీస వేతనాల చట్టం (1948) సమానవేతన చట్టం (1976) వెట్టిచాకిరీ (వ్యవస్థ) నిర్మూలనచట్టం (1986) మాన్యువెల్ స్కావెంజర్స్ ఉపాధి, డ్రైలెట్రిన్స్ నిర్మాణ (నిషేధ) చట్టం (1993) లను శక్తివంతంగా అమలుచేయాలని ఈ సంఘం సభ్యదేశాలకి సిఫార్సు చేసింది. దళితులకి కూలీ దొరికేటట్లు ఉదా॥ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దళితులకి జాబ్‌కార్డులు దొరికేటట్లు ఉదా॥ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దళితులకి జాబ్‌కార్డులు దొరికేటట్లు చేయాలని అందుకోసం తీసుకున్న చర్యల వివరాల్ని తదుపరి నిర్ణీత కాలనివేదికల్లో పొందుపరచాలని ఈ సంఘం కోరింది.

ఈ సంఘం షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డు తెగల ఆకలి, పోషకాహారం శిశుమరణాలు, లింగమార్పిడి, హెచ్ఐవి, ఎయిడ్స్ ఇతర వ్యాధులు ఆరోగ్య సౌకర్యాల గురించి నివేదిక కోరింది.

దళితులకి రేషన్‌షాపుల్లో సమాన అవకాశాల్ని, అవసరమైన ఆరోగ్య రక్షణ సౌకర్యాల్ని పునరుత్పత్తి సంబంధిత వైద్య సౌకర్యాల్ని, రక్షిత మంచినీటి సౌకర్యాల్ని కల్పించాలని ఈ సంఘం సభ్యదేశాలకి తెలిపింది. దళితులు, ఆదివాసీలు నివసించే ప్రాంతాల్లో వైద్యుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్యని పెంచాలని పేర్కొన్నది.

రాజ్యాంగం వాగ్దానం చేసిన నిర్బంధ విద్య ప్రకారం 14 సంవత్సరాలలోపు వయసు గల అన్ని వర్గాల పిల్లలకి విద్యనందించినా దళిత పిల్లలు ముఖ్యంగా దళిత బాలికల్లో అక్షరాస్యత రేటు పెరగడం లేదు.

"దళిత పిల్లల్లో స్కూలు మానివేసే వారి సంఖ్య, పేరు నమోదు చేసుకొనే వారి సంఖ్య పెరగడానికి చర్యలు తీసుకోమని ఈ సంఘం సభ్యదేశాలకి తెలిపింది. స్కాలర్‌షిప్‌లు ఇతర ఆర్థిక రాయితీలు కల్పించడం, విద్య యొక్క విలువ గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, తరగతిలో దళిత పిల్లల్ని విడిగా కూర్చోబెట్టడాన్ని నిరోధించడం. మధ్యాహ్న భోజనపథకంలో దళితపిల్లల పట్ల వివక్ష చూపకుండా ఉండడం, అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బందిని, బోధనా నైపుణ్యాన్ని పెంచడం, ఆధిపత్య కులాలు నివసించే ప్రాంతాల పాఠశాలల్లో దళిత ఆదివాసీ పిల్లల ప్రవేశాన్ని కల్పించాలని ఈ సంఘం సభ్యదేశానికి తెలియపర్చింది. (ఆర్టికల్ 5 (ఇ) (V))

షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల వ్యక్తులపై జరిగే హింస, వివక్షలపై ఫిర్యాదులు సరైన సెక్షన్‌లలో నమోదుచేసి విచారణ జరపడంలో పోలీసులు తరచుగా విఫలమవుతున్నారు.దళితులపై అత్యాచారాలు జరిగిన ఎక్కువశాతం కేసుల్లోనిందితులు నిర్దోషులుగా బైటపడడం, తక్కువశాతం శిక్షలు పడడం, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డ్ తరగతుల (అత్యాచార నిరోధక) చట్టం (1989) కేసులు అధికంగా కోర్టుల్లో బాక్‌లాగ్‌గా ఉండి ప్రమాద ఘంటికలు మ్రోగిస్తున్నాయి. (ఆర్టికల్ 6)

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగల వ్యక్తుల్ని హింసించిన, వివక్షకి గురిచేసిన సందర్భాల్లో, బాధితులు ఫిర్యాదుచేసే విధంగా సాక్షులకు రక్షణ కల్పించేవిధంగా ఉండాలి. ఫిర్యాదుల్ని షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల (అత్యాచార నిరోధక) చట్టం (1989) క్రింద న్యాయసౌకర్యాల ప్రకారం నమోదు చేసి విచారణ జరిపి నిందితుల్ని విచారించి, బాధితులకి నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలి. షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డుతెగల (అత్యాచార నిరోధక) చట్టాన్ని అన్ని రాష్ట్రాల్లో జిల్లాల్లో శక్తివంతంగా అమలుజరపడానికి ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటుచేయాలి. దీనికి సంబంధించి సభ్యదేశాలు తన తదుపరి నిర్ణీతకాల నివేదిక సమాచారంలో ఫిర్యాదుల స్వభావం సంఖ్యని శిక్షల్ని, నిందితులకి వేసిన శిక్షల్ని, బాధితులకి చట్టప్రకారం అందించిన సహాయాన్ని నష్టపరిహారాల వివరాల్ని పొందుపరచాలి అని ఈ సంఘం సభ్యదేశాన్ని కోరింది.

దర్బన్ ప్రకటన తర్వాతజాతీయ స్థాయిలో అమలువుతున్న కార్యక్రమాల గురించి తీసుకున్న చర్యల గురించి తదుపరి నివేదికలో పొందుపరచాలని ఈ సంఘం సభ్యదేశాన్ని కోరింది. ●

# దళితులపై జరిగిన అత్యాచార నేరాలు

## సెప్టెంబర్ - 2006

**చిత్తూరు:** 18-09-06న చౌడేపల్లిలోని జూనియర్ కాలేజిలో అయిలయ్య అనే దళిత లెక్చరర్‌ని దళితేతర ప్రిన్సిపాల్ కులం పేరుతో దూషించాడు.

**కర్నూలు :** 26-09-06న నందికొట్కూరు మండలంలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామానికి చెందిన డిగ్రీ చదివే దళిత అమ్మాయిపై రాజకీయపార్టీకి చెందిన దళితేతర వ్యక్తి అత్యాచారం చేశాడు.

**హైదరాబాద్ :** 27-09-06న మస్తాన్‌నగర్‌లోని దళితుల ఇళ్ళను హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ అధికారులు తగలబెట్టడం జరిగింది.

## అక్టోబర్ - 2006

**హైదరాబాద్:** 1-10-06న కె.పి.హెచ్.బి కాలనీలోని వజ్రాల షాప్‌లో పనిచేసే మేనక అనే ఎస్టీ అమ్మాయిని ప్రేమించిన ఫణి అనే దళితేతర వ్యక్తి పెండ్లి చేసుకోవటానికి అంగీకరించి, ఆమె ఎస్టీ కులానికి చెందినదన్న కారణంగా పెండ్లికి నిరాకరించాడు.

8-10-06న 13 సం॥రాల దళిత బాలికని సయ్యద్ ఆసిఫ్ అనే దళితేతరవ్యక్తి గత 6 నెలలుగా అత్యాచారానికి గురిచేస్తూ ఉన్నాడు.

9-10-06న ముషీరాబాద్‌లోని అంబేద్కర్ నగర్‌కి చెందిన నరసమ్మ అనే దళిత మహిళ తన కొడుకుని కుక్క కరిచిందని అడిగిన నేరానికి కృష్ణంరాజు, నందు అనే దళితేతర వ్యక్తులు ఆమెని కులంపేరుతో దూషించి కొట్టడం జరిగింది.

5-10-06న కూకట్‌పల్లి మండలంలోని మూసాపేటలో బాలనర్సింహ్మ అనే దళితున్ని రాధాకృష్ణ మూర్తి అనే దళితేతరుడు కులంపేరుతో దూషించాడు.

6-10-06న బోయినపల్లిలో ధనుంజయ అనే దళితుడు పాలప్యాకెట్‌లు అమ్మే వ్యాపారం చేస్తుండగా కొందరు వ్యాపారులు అతన్ని కులం పేరుతో దూషించారు.

**మెదక్:** 2-10-06న దౌలతాబాద్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బైండ్ల నరసయ్య (60) అనే దళితుడు ఆకలిచావుకి గురయ్యాడు.

8-10-06న దౌలతాబాద్ మండలంలోని పెద్దరపల్లి గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలికని అదే గ్రామానికి చెందిన దళితేతర వ్యక్తి గర్భిణిని చేసి పెద్దల సమక్షంలో ఆమెకి నష్టపరిహారంగా 25,000 రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకున్నాడు.

11-10-06న సంగారెడ్డిలో రేఖ అనే దళిత మైనర్ బాలికని ఫాసిమెయినుద్దీన్ అనే దళితేతర వ్యక్తి మూడుసార్లు గర్భం చేసి అబార్షణ చేయించాడు. మూడోసారి అబార్షన్ సమయంలో ఆర్.ఎం.పి. డాక్టర్ చేతిలో ఆ బాలిక మరణించింది.

18-10-06న పటాన్‌చెరులోని ఫ్యాక్టరీలో పనిచేసే గూడెం సురేందర్ అనే దళితున్ని అదే ఫ్యాక్టరీలో పనిచేసే హనుమంతరెడ్డి అమర్‌నాథ్ అనే దళితేతరులు కులం పేరుతో దూషించారు.

25-10-06న శివంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బాలనరసయ్య అనే దళితున్ని అదే గ్రామానికి చెందిన దళితేతరులు కులం పేరుతో తిట్టి దాడిచేశారు.

25-10-06న కొండపాక మండలం, కుకునూర్‌పల్లె గ్రామానికి చెందిన మునిందర్ కుమార్ అనే డాక్టరు రూత్ ప్రమీల అనే దళిత మహిళని లైంగిక వేధింపులకి గురిచేశాడు.

**రంగారెడ్డి:** 4-10-06న మర్పల్లి మండలంలోని మొగిలిగుండ్ల గ్రామానికి చెందిన దళితులపై దళితేతర వ్యక్తులు దసరాపండుగ రోజున దాడిచేశాడు.

4-10-06న కుల్కచర్ల మండల కేంద్రంలో పెంటమ్మ అనే మహిళ చేతబడి చేస్తుందన్న కారణంతో గ్రామస్తులు ఆమెని నగ్నంగా చేసి కిరోసిన్ పోసి తగలబెట్టారు. పోలీసులు ఆచర్యని అడ్డుకొని ఆమెని ఆసుపత్రికి చేర్చారు.

11-10-06న యాలాల మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో అచ్యుతాపూర్ గ్రామానికి చెందిన నరసమ్మ, యల్లప్పలు శ్రీనివాసరెడ్డి అనే భూస్వామి దగ్గర సం॥నికి 6000 జీతానికి ఒప్పుకుని పనిచేస్తున్న క్రమంలో వారి విధుల నిర్వహణ సమయంలో శ్రీనివాసరెడ్డి వాళ్ళని కులం పేరుతో తిట్టి వేధించడం జరిగింది.

9-10-06న ఇబ్రహీంపట్నంలో లక్ష్మయ్య అనే దళితుడు కూలీలకి వేతనాలు పంచుతున్న సమయంలో చెన్నయ్య అనే దళితేతర వ్యక్తి అతన్ని కులం పేరుతో దూషించాడు.

26-10-06న జక్కనపల్లి మండలంలోని మనోహరాబాదు గ్రామానికి చెందిన 70 దళితుల కుటుంబాల్ని దళితేతరులు సాంఘిక బహిష్కరణకి గురిచేశారు.

26-10-06న మియాపూర్‌లోని క్రిష్టఫర్, వసంత అనే దళితులపై రాజేందర్, అతని భార్య గత కక్షల నేపథ్యంలో దాడిచేశారు.

**కర్నూలు:** 4-10-06న ఉయ్యాలవాడ మండలంలోని పాంపల్లి గ్రామానికి చెందిన శ్యామల (14) యశోద (16) అనే దళిత బాలికలు కాలకృత్యాలకి వెళ్ళిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులచే అత్యాచారానికి గురయ్యారు.

4-10-06న బేతంచెర్ల మండలంలోని గోరుగుట్ల గ్రామానికి చెందిన దళితులు దసరా పండుగ సందర్భంగా దేవాలయంలో ప్రవేశించడానికి ప్రయత్నించగా దళితేతర వ్యక్తులు వాళ్ళపై దాడిచేశారు.

7-10-06న పెద్దక మండలం, మడక గ్రామానికి చెందిన దళిత సర్పంచ్ అయిన కారే నారాయణరావుని సొనాటి ప్రభుస్వామి జోగి క్రిష్ణ అనే దళితేతరులు పంచాయితీ జరిగే సందర్భంలో అతన్ని కులం పేరుతో దూషించారు.

27-10-06న కొత్తపల్లి మండలం గువ్వకుంట్ల గ్రామానికి చెందిన దళితులు దేవాలయంలో జరిగిన గ్రామ పంచాయితీలో ప్రవేశించే అవకాశం లేక దూరంగా నిలబడి ఆ గ్రామసభలో హాజరైనారు.

**నెల్లూరు:** 12-10-06న కోటమండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చెంచులక్ష్మి అనే ఆదివాసీ మహిళ గుర్తు తెలియని వ్యక్తుల

చేతిలో అత్యాచారానికి గురైంది. ఆ అవమానాన్ని భరించలేని ఆ మహిళ ఆత్మహత్యకి పాల్పడింది.

**విశాఖపట్నం:** 5-10-06న శేఖర్, భగత్‌సింగ్, క్రాంతికుమార్ అనే దళితులు కులధృవీకరణ పత్రాల కోసం ఆర్.ఐ.సి ఎం.ఆర్.వోని సంప్రదించగా గత ఆరు నెలలుగా ఆ అధికారులు వారిని కులం పేరుతో దూషిస్తూ తిప్పుకుంటున్నారు.

20-10-06న అనకాపల్లి మండలం తలరవానిపల్లె గ్రామంలోని దళిత మహిళని రవికుమార్ అనే దళితేతర వ్యక్తి అప్పు తీర్చలేదని నెపంతో ఆమెని కులంపేరుతో దూషించి కొట్టడం జరిగింది.

23-10-06న నర్సీపట్నం మండలం, అమలాపురం గ్రామంలో అంటరానితనం కారణంగా దళితులకి గ్రామ సర్పంచ్ ఇల్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించలేదు. నేటికీ అక్కడ రెండు గ్లాసుల విధానం కొనసాగుతుంది.

29-10-06న కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామానికి చెందిన దళితుల భూముల్ని అనిల్‌శెట్టి బుల్లబ్బాయి రెడ్డి అనే దళితేతర వ్యక్తికి యం.ఆర్.వో వ్రాసి యిచ్చాడు.

**నల్గొండ :** 2-10-06న పెన్‌పహాడ్ మండలంలోని సూర్యాపేటలో దసరాపండుగ సందర్భంగా పూజచేయబోయిన దళిత సర్పంచ్ అయిన రనపంగి గుర్రమ్మని దళితేతరులు కులంపేరుతో దూషించి కొట్టారు.

**తూర్పుగోదావరి:** 7-10-06న మల్లికాపురం మండలంలోని లెరుసుమంద గ్రామానికి చెందిన గెడ్డం రవీంద్ర అనే దళితున్ని వలువల సుబ్బారావు అనే దళితేతర వ్యక్తి అతని కొడుకులు కులంపేరుతో దూషించడం జరిగింది.

**కడప :** 8-10-06న ప్రొద్దుటూరు మండల కేంద్రంలో పాతకక్షలని దృష్టిలో పెట్టుకొని దళితులను దళితేతరులు కొట్టారు.

**మహబూబ్‌నగర్:** 8-10-06న బిజినేపల్లి గ్రామంలో రత్లావీత్ పిర్యా అనే దళితున్ని అధికార పార్టీకి చెందిన దళితేతరులు కులం పేరుతో దూషించడం జరిగింది.

6-10-06న కల్వకుర్తి మండలం, ఎంగంపల్లి గ్రామ దళిత మహిళా సర్పంచ్‌ని పాఠశాల నిర్మాణ సందర్భంలో దళితేతరులైన గ్రామ పెద్దలు కులం పేరుతో దూషించారు.

**గుంటూరు:** 25-8-06న కట్టా మరియు దాసు అనే దళితుని పశువులు పి. శ్రీనివాసులు అనే దళితేతరుని ఇంటిపై పడ్డాయనే ఆ కారణంతో అతను మరియు దాసుని కులం పేరుతో దూషించాడు.

22-10-06న నరసరావుపేట మండల కేంద్రంలో కరెంటు రిపేరు చేస్తున్న పారాబత్తిన వెంకటయ్య అనే దళితున్ని వెంకటేశ్వరరావు అనే దళితేతర వ్యక్తి కులం పేరుతో దూషించాడు.

**చిత్తూరు:** 13-10-06న చంద్రగిరి మండలం పిచ్చినాయుడు పల్లి గ్రామంలోని దళితులపై రాజకీయ కక్షల నేపథ్యంలో శ్రీనివాసులు. సుబ్రహ్మణ్యం శ్రీదేవి, సిద్ధమ్మ, శివఅనే దళితేతరులు దాడిచేశారు.

7-10-06న అప్పినేని పల్లి మండలం పెద్దపంజని గ్రామంలో గోపాల్, చంద్రప్ప అనే దళితుల్ని రేషన్‌కార్డుకు ఫోటోలు తీయించుకుంటున్న సందర్భంలో మురళి, మంజుల, ఓబుల్‌రెడ్డి అనే దళితేతరులు కులం పేరుతో దూషించారు.

**ప్రకాశం :** 14-10-06న పెద్దారవీడు మండలంలోని అంచాపురం గ్రామానికి చెందిన దళితుల స్మశాన స్థలాన్ని దుగ్గంపూడి కొండరెడ్డి అనే దళితేతరుడు ఆక్రమించాడు.

**కరీంనగర్:** 16-10-06న ఆత్మకూరు మండలం ఇందిరశ్వర్ గ్రామానికి చెందిన రమేష్ అనే దళితున్ని పొలంనీటి విషయంలో నారాయణస్వామి భాస్కర్, విశ్వం అనే దళితేతరులు కులం పేరుతో దూషించారు.

26-10-06న కమాన్‌పూర్ మండలం, నాగారం గ్రామానికి చెందిన బొంగూరి సురేష్ అనే దళితుడు బెంచీమీద కూర్చొన్నాడనే కారణంతో చొప్పరి తిరుపతి, బొప్పరి పోచాలు, బొగ్గు శ్రీనివాస్‌లు అనే దళితేతరులు అతన్ని కులం పేరుతో దూషించి కొట్టడం జరిగింది.

**నిజామాబాద్:** 26-10-06న బాల్కొండ మండలం మపొక్క గ్రామానికి చెందిన దళిత యువకులు గ్రామంలో ఖో.ఖో. ఆట ఆడుకుంటున్న సందర్భంలో సునీల్ రెడ్డి, సంతోష్ రెడ్డి సురేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి సుభాష్ రెడ్డి అనే దళితేతరులు కులం పేరుతో తిట్టి కొట్టడం జరిగింది.

**అనంతపూర్ :** 17-10-06న రామగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో పదవతరగతి చదివే సునంద అనే పదవతరగతి చదివే దళిత బాలిక విజయ్ అనే సహ విద్యార్థి వేధింపుల కారణంగా ఆత్మహత్యకి పాల్పడింది.

**విజయనగరం:** 19-10-06న దత్తిరాజురు మండల కేంద్రంలో ముద్దడరాములమ్మ అనే దళిత మహిళని అమ్మదమ్మ అనే దళితేతర మహిళ కులం పేరుతో దూషించింది.

**ఆదిలాబాద్ :** 24-10-06న బాసర దగ్గర దళిత బాలికపై ఆటోడ్రైవర్ అత్యాచారం చేశాడు.

## నవంబర్ - 2006

**తూర్పుగోదావరి:** 04-11-06న కాకినాడకి చెందిన భూధాత నాని అనే దళితున్ని బత్తిన రాంబాబు కొప్పిశెట్టి త్రిమూర్తులు, మహమ్మద్ సలీం, సి.హెచ్. శ్రీనివాస్, వేగుల నరేంద్రబాబు, ఉప్పలపాటి రాంబాబు అనే దళితేతరులు హింసించడం జరిగింది.

**ప్రకాశం :** 5-11-06న త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లోని దళిత బాలికపై గుర్తు తెలియని వ్యక్తి అత్యాచారం చేశాడు.

**కర్నూలు :** 6-10-06న బాగలమర్రి మండలం, గొల్లూరు గ్రామానికి చెందిన నాగేష్, బాలమ్మ అనే దళితుల్ని గొట్లూరు శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి కులం పేరుతో దూషించడం జరిగింది.

**మెదక్:** 11-11-06న కొండాపూర్ మండలం గుడిమల్కాపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ గుర్తు తెలియనివ్యక్తి చేతిలో అత్యాచారాలకి గురయింది.

**రంగారెడ్డి :** 11-11-06న శంషాబాద్ మండలం తిమ్మారెడ్డి గూడ గ్రామానికి చెందిన దళిత సర్పంచ్ బేగరి జస్వంత్‌ని అదే

గ్రామానికి చెందిన దళితేతర వ్యక్తి అనంతస్వామి హింసించి చంపడం జరిగింది.

**హైదరాబాద్ :** 13-11-06న బోరబొండకి చెందిన రాజు అనే దళితునిపై సత్యనారాయణ అనే దళితేతర వ్యక్తి దాడిచేశాడు.

**వరంగల్ :** 26-11-06న నరసింహులు పేట మండలం, రామన్నగూడెం గ్రామానికి చెందిన బేతమల్ల వెంకన్న అనే దళితునిపై మండా వెంకటరెడ్డి అనే దళితేతరుడు దాడిచేసి చంపాలని ప్రయత్నించాడు.

**కడప :** 22-11-06న ఓబులవారిపాలెం మండలం చెన్నరాజు పాడు గ్రామానికి చెందిన దళితులపై కొండాసుబ్బరాయుడు, చిన్న సుబ్బరాయుడు చంద్ర, లక్ష్మమ్మ, సుబ్బమ్మ, రమ, నారాయణమ్మ అనే దళితేతరులు దాడిచేశారు.

26-11-06న రాజంపేట రూరల్‌లో వేములయ్య అనే దళితుడు రిజర్వుసీటులో సర్పంచ్‌గా ఎన్నికయిన కారణంగా కొండా శ్రీనివాసులు, కొండా సురేష్, యం. సుబ్బరాయుడులు కులం పేరుతో దూషించారు.

**చిత్తూరు :** 26-11-06న శ్రీకాళహస్తికి చెందిన సుబ్బయమ్మ అనే దళిత మహిళ ప్రసవానికి ఆసుపత్రికి వెళ్ళింది. సూపరింటెండ్ లంచంగా 5000/- రూపాయలు కోరగా సుబ్బమ్మ చెల్లించని కారణంగా ఆమెని సూపరిండెంట్ కులం పేరుతో దూషించాడు.

**ఆదిలాబాదు :** 29-11-06న బజార్‌హత్నూర్ మండలం ధర్మపురి గ్రామానికి చెందిన 7వ తరగతి చదివే 15 సం॥రాల ఆదివాసీ బాలిక గురుకుల పాఠశాల నుండి సెలవులకి ఇంటికి వస్తుండగా దారిలో జీపు డ్రైవర్ నరేష్ గౌడ్ మరి ఇద్దరు దళితేతరులు ఆ బాలికపై అత్యాచారం జరిపారు.

## డిసెంబర్ - 2006

**పశ్చిమగోదావరి :** 6-12-06న జంగారెడ్డి గూడెం మండలంలోని 14 సం॥రాల బాలికలపై కొలిశెట్టి శ్రీను అనే దళితేతరుడు అత్యాచారం చేశాడు.

**చిత్తూరు :** 14-12-06న చంద్రగిరి మండలం రామిరెడ్డి పల్లెకి చెందిన మన్నిలక్ష్మి అప్పు తీర్చలేదనే కారణంగా శ్రీనివాసులు నాయుడు అనే దళితేతర వ్యక్తి ఆమెను చెప్పులతో కొట్టడం జరిగింది.

**మెదక్ :** 28-12-06న దౌల్తాబాద్ మండలం ఇందు ప్రియాల్ గ్రామానికి చెందిన సంభాగ సత్తవ్వ అనే దళిత మహిళపై తీగల అశోక్ గౌడ్ అత్యాచారం చేసి చంపబోయాడు.

## జనవరి - 2007

**రంగారెడ్డి :** 19-10-07న మాచర్ల మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన పంతం వెంకటమ్మ అనే దళిత మహిళ చేతబడి చేస్తుందనే అనుమానంతో అదే గ్రామానికి చెందిన అవ్విశెట్టి పర్వతాలు అనే దళితేతరవ్యక్తి మరికొందరు ఆమెని స్పృహ కోల్పోయేంత వరకు కొట్టి చంపబోయారు.

04-01-07న వికారాబాద్ మండలం గట్టిపల్లి గ్రామానికి చెందిన శాంతిబాబు దళిత మహిళపై డి. రాజేందర్ అనే దళితేతర వ్యక్తి అత్యాచారం చేయడం జరిగింది.

**మెదక్ :** 15-01-07న ఎద్దుమైలారం మండలం కేంద్రంలో పుష్పమ్మ అనే దళిత మహిళని ఖాజెబ్ అనే దళితేతర వ్యక్తికొట్టడం జరిగింది.

**మహబూబ్‌నగర్ :** 31-01-07న జడ్చెర్ల మండలంలోని అలోనిపల్లి గ్రామంలో దళితులు జాతరలో డప్పుకొట్టలేదనే కారణంతో ఆగ్రామ యంపిటిసి బాలస్వామి ఉపసర్పంచ్ నగేష్‌లు దళితవాడపై సామూహిక దాడిచేశారు.

**హైదరాబాద్ :** 30-01-07న ఉప్పల్‌లో గోపాల్ అనే మిర్చిబండి పెట్టుకొని బ్రతికే దళితున్ని కొట్టి అతని భార్యపై తిరుపతయ్యా సుదర్శన్ రెడ్డి మరికొందరు దళితేతరులు అత్యాచారయత్నం చేశారు.

**కర్నూలు :** 31-01-07న కోస్గి మండలం తందగల్లు గ్రామానికి చెందిన దళితుల్ని మొహర్రం పండగ సందర్భంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ అయిన నరసింహులు నారాయణ, వెంకన్న అనే దళితేతరులు కులం పేరుతో దూషించి కొట్టడం జరిగింది.

31-01-07న ఆదోని మండలం పర్వతాపురం గ్రామానికి చెందిన దళితుల్ని మొహర్రం పండుగ సందర్భంలో అదే గ్రామానికి చెందిన దళితేతరులు కొట్టడం జరిగింది.

**ఆదిలాబాద్ :** 05-01-07న బోథ్ మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన అనిత అనే 9వ తరగతి చదివే గిరిజన బాలికని వెంకటరెడ్డిఅనే దళితేతర ఉపాధ్యాయుడు లైంగికంగా వేధించిన కారణంగా ఆ బాలిక ఆత్మహత్యాయత్నం చేసుకుంది.

**చిత్తూరు :** 3-01-07న తిరుపతి రూరల్‌లోని క్రాంతినగర్‌కి చెందిన ఇంటర్ విద్యార్థినిని దళితేతర కులానికి చెందిన వాసుదేవరెడ్డి అనే వ్యక్తి అత్యాచారం చేసి చంపాడు.

14-01-07న కార్వేటి నగరం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో టి. శేషాద్రి అనే పంచాయితీ సభ్యునిపై సర్పంచ్ భర్త అయిన దామోదరం అనే దళితేతర వ్యక్తి పంచాయితీ సమావేశం సందర్భంగా కులదూషణకి గురిచేసి దాడిచేయడం జరిగింది.

**చిత్తూరు :** 07-01-07న తిరుపతి దగ్గరి పీలేరులోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దళిత బాలిక గర్భం ధరించింది.

**మెదక్ :** 1-01-07న మిర్‌దొడ్డి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బైండ్ల రఘుపతిపై అదే గ్రామానికి చెందిన బ్రహ్మారెడ్డి. యన్. లక్ష్మారెడ్డి, యన్. బాలరెడ్డి అనే దళితేతరులు హత్యాయత్నం చేశారు.

## ఫిబ్రవరి - 2007

**తూర్పుగోదావరి :** 7-02-07న కొత్తపేట మండలం గోగివరిపేటకి చెందిన పల్లె సుబ్రహ్మణ్యం అనే దళితున్ని సత్తి శ్రీనారాయణమూర్తి వి. రామకృష్ణ, వి. వెంకటరావు అనే దళితేతరులు హత్యచేశారు.

**రంగారెడ్డి :** 13-02-07న నవాబ్‌పేట మండలం ఫతమామిడి గ్రామానికి చెందిన నక్కా ప్రభాకర్ అనే దళితున్ని అదే గ్రామానికి చెందిన మహమ్మద్ శంషద్‌ఖాన్, పి. రాములు, పిచ్చెగుంట్ల సోమయ్య, పి.నారాయణ అనే దళితేతరులు కుడికన్ను పీకేసి కొట్టి హత్యచేయడం జరిగింది. ●